నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం ఆగస్టు 27, 2024
www.navatelangana.com

కార్యక్రమాలపై చొరవ తీసుకోవాలి

మంత్రికి దాతల వినతి



నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం కార్యక్రమాలు సజావుగా సాగేలా చొరవ తీసుకోవాలని దేవాలయానికి కోటి రూపాయలకు పైగా విరాళాం అందించిన దాతలు, ఎన్ఆర్ఐ దంపతులు పులి గోపాల్‌రెడ్డి-పులి ప్రమీలరెడ్డి దంపతులు కోరారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వారు కలిసి విన్నవించారు. ధ్వజస్తంభం పునర్నిర్మాణం చేయడానికి అర్చకులు అన్ని ఏర్పాట్లు చేశారని, అనివార్య కారణాలతో వేడుకలు ఆగిపోయాయని చెప్పారు. సంబంధిత ఎండోమెంట్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో సంప్రదించి ధ్వజస్తంభ కార్యక్రమాలు సజావుగా సాగేలా కృషి చేయాలని కోరారు. మంత్రి ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ వెంకట్‌రెడ్డి, జర్పుల భీముడు నాయక్, గుండా వెంకటరెడ్డి, బానోత్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో సందర్శకుల తాకిడి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సందర్శకులు తరలొచ్చారు. దీంతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ, మహారాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో సందర్శకులు రావడంతో క్యూ లైన్ లో అనేక ఇబ్బందులకు గురయ్యారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఈవో మారుతి తెలిపారు.

దర్జాగా... కబ్జా...! 'రెవెన్యూ' ఎక్కడ ?!

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. కబ్జాకోరులు ఇష్టారాజ్యంగా కబ్జా చేసి ఆక్రమించుకుంటున్నా రెవెన్యూశాఖ అధికారులు నిద్రమత్తు వీడట్లేదు. కబ్జా భూములకు శాశ్వత పట్టా సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై భూముల్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు



తిరుమలాపూర్ శివారులో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పంట వేసుకున్న కబ్జాకోర్లు





మండలంలోని జడల్పేట, నైన్‌పాక, తిరుమల పురం, తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ మిగులు భూములున్నాయి. కాగా తిరుమలాపురం రెవెన్యూ శివారు సర్వేనెంబర్-206లో 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 15 ఏండ్ల కిందట 200 ఎకరాలు నిరుపేద రైతుల కోసం అసైన్డ్ భూమి చేసి ఇచ్చారు. దీనిపై కన్నేసిన కబ్జా కోరులు కొందరి భూమిని కబ్జా చేసినట్టు ఆరోపణలొస్తున్నాయి. మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఓ భూస్వామి సుమారు 10ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎలాంటి ఆధారాలు లేకుండా పామ్ ఆయిల్, జామాయిల్ తోటలు పెంచుతున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూమిలో దర్జాగా బోర్ కూడా వేసినట్టు చెబుతున్నారు. ఈ విషయం అధికారుల దష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. దీంతో సదరు భూసామి ఆగడాలకు అంతు లేకుండా పోతోందని, పట్టా సర్టిఫికెట్ కోసం సర్వేయర్‌తో సర్వే చేయించుకు న్నట్టు ఆరోపణలొస్తున్నాయి. కాగా, సర్వే యర్ల మాయాజాలంతోనే అక్రమార్కులు భూ కబ్జాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.


తీరుమారని రెవెన్యూ సిబ్బంది

స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇటీవల భూ కబ్జాలకు పాల్పడ్డ పోడు భూముల విషయంలో ఎవరైనా డబ్బులు వసూలు చేసిన అధికారులకు సీరియస్‌గా ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎ బ్బంది తీరు మాత్రం మారడం లేదు. సర్వేయర్లు, సిబ్బంది అధికారులను తప్పుదారి పట్టిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నైన్‌పాక శివారులో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని సమగ్ర సర్వే జరగాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాజాగా తిరుమలాపురంలో జరుగుతున్న భూదందా వెలుగులోకి వచ్చింది. వీటిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మా దృష్టికి రాలేదు : తహసీల్దార్ హేమ

ప్రభుత్వ భూమి ఆక్రమించినట్టు మా దష్టికి రాలేదు. ఒకవేళ కబ్జాకోరులు ఆక్రమిస్తే సంబంధిత అధికారులను ప్రభుత్వ భూముల వద్దకు పంపించి సర్వే చేస్తాం. ప్రభుత్వ భూములు ఆక్రమించినా, కబ్జా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.





ఉమ్మడి రాష్ట్రంలో రూ.4కోట్లు.. స్వరాష్ట్రంలో 'సున్నా'

అభివృద్ధికి నోచుకోని గణపేశ్వరాలయం

- గవర్నర్ రాకతోనైనా దశ మారేనా?

నవఃతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లు అభివృద్ధికి నోచుకోవట్లేదు. గత పాలకులు హామీలు ఇచ్చారే తప్ప ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా కోటగుళ్లపై ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. గ్రామస్తుల సహకారంతో ఎంతో కొంత అభివృద్ధి జరుగుతుండగా రోజురోజుకు పర్యాటకుల తాకిడి పెరిగిపోతోందే తప్ప పాలకులు చేసిందేమీ లేదు. ఈక్రమంలో నేడు(మంగళవారం) రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ కోటగుళ్ల సందర్శనకు వస్తున్నారు. మొట్టమొదటిసారిగా గవర్నర్ గణపేశ్వరాలయానికి వస్తుండడంతో అభివృద్ధి జరిగేనా అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


786 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన గణపేశ్వరాలయం అభివృద్ధికి నోచుకోక నేడు శిథిలావస్థకు చేరుకుంది. కాకతీయ రాజులు నిర్మించిన గుడి కావడం వల్ల గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టి పురాతన గుళ్లను కూలగొట్టారు. గణపతిదేవ చక్రవర్తి సామంతరాజు గణపతిరెడ్డి త్రిబుట్టి ప్రజా శికతో ఎక్కడ లేని విధంగా గణపురం మండల కేంద్రంలో గణపేశ్వరాలయం, గణప సముద్రం, సమూహాలను 1234న నిర్మించారు. రామప్ప ఆలయాన్ని పోలిన విధంగా ప్రధాన గణపేశ్వరాలయాన్ని సభా మంటపం, కాటేశ్వరాలయాలను కేంద్రంగా చేసుకొని వాటి చుట్టు 23 పరివార ఆలయాలు నిర్మించారు. ఇందులోని కాకతీయుల కళాక్షేత్రం కోటగుళ్లు పర్యాటకులను ఆకర్షిస్తున్నది. ఒకప్పుడు 22 చిన్న గుళ్లు ఉండేవి. ప్రతి గుడి సైజ్, డిజైన్ వేరువేరుగా ఉండడం కోటగుళ్ల. స్పెషాలిటీ. మండల కేంద్రంలో గణప సముద్రం చెరువు, కోటగుళ్ళు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.



నిధుల మంజూరులో విఫలం

గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వర ఆలయానికి ఉమ్మడి రాష్ట్రంలో రూ.4కోట్లు మంజూరు అయ్యాయి. అప్పటి నుండి ఇప్పటివరకు రూపాయి కూడా మంజూరు కాలేదు. ఆ నిధులతో భూమిలో కూరుకుపోయిన గోపురాలను తవ్వకాలు చేపట్టగా భారీ విగ్రహాలు బయటపడ్డాయి. వాటితో పాటు గుడి సమీపంలో గెస్ట్ హౌస్ నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు ఘనపేశ్వరాలయం అభివృద్ధికి దూరంగా ఉంది.

కానరాని సౌకర్యాలు, వసతులు !



కోటగుళ్ల అభివృద్ధి కావాలంటే ముందుగా రోడ్డు నిర్మించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గుడికి పైకప్పు నిర్మించాలి. రోజురోజుకు సందర్శకుల తాకిడి భారీగా పెరగడంతో అన్ని సౌకర్యాలు కల్పించాలి. తవ్వకాల్లో బయటపడ్డ విగ్రహాలను మ్యూజియంలా ఏర్పాటు చేయాలి. పర్యాటకులు ఉండేలా గెస్ట్‌హౌస్ మరమ్మతు చేసి అన్ని వసతులు కల్పించాలి. గుడి చుట్టూ ఉన్న కట్టను సుందరీకరించాలి. సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలి. సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలి. గుడి ప్రాంతంలో సిబ్బందిని నియమించాల్సి ఉంది. సమస్యలన్ని పరిష్కరించి కోటగుళ్లను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ఎస్ఎస్‌వీఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్ర మంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల కరెస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్, హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రీన్ వుడ్ స్కూల్‌లో...



మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వేషధార ణలు అలరించాయి. అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణాష్టమి తదితర అంశాలపై వివరించారు. ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో...



మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో సోమవారం అఖిల భారత యాదవ మహాసభ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచిక మల్లేష్‌యాదవ్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు మండలంలో...



మల్హర్‌రావు : మండలంలోని కొయ్యూర్ గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ, తాడిచెర్ల పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ సంతకాల సేకరణ @ 3వ రోజు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి గనులలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం 3వ రోజు కార్మిక సమస్యల పరిష్కారానికి చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగింది. ఏరియా స్టోర్, ఏరియా వర్క్ షాప్, కేటీకే-6 గనుల్లో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య నేతృత్వంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన సంఘానికి గుర్తింపు సంఘం పత్రం ఇవ్వాలని, జాప్యం వల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి సంస్థ బకాయిలను వెంటనే రాబట్టాలని, మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా డెసిగ్నేషన్ మార్చాలని, గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాలను తెలియజెప్పి 35 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని, ఈ విషయమై కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తెర సాల, తిరుపతి, మీనుగు రవి, లక్ష్మణ్, ఆరు రవీందర్, గడ్డం అంజయ్య, కిషన్, భూమయ్య, గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహిళాశక్తి ద్వారా ఆర్థికంగా ఎదగాలి

- సెర్ప్ సీసీ బాబా

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సుర్ప్ సీసీ బాబా అన్నారు. సోమవారం మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ఆశాజ్యోతి క్లస్టర్ ఘనపూర్ లో పాడి పశువుల పెంపకం, పెరటికోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్ క్యాంటీన్, మిల్క్ పార్లల్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎంటర్‌ప్రైజెస్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మీ సేవా, ప్లాస్టిక్ రీ సైక్లింగ్ యూనిట్ పై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదనపు ఆదాయం పొందాలంటే అదనపు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణ ఆర్థిక వనరులు సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు సరిత, సంధ్యారాణి, సుమలత, స్రవంతి, శ్రీలత, రమ, స్వర్ణలత షకీలా, పద్మ, అరుణ, కవిత, విజేందం, రంగనాథస్వామి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని సోమవారం ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు జడ్జి మంద వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి ఏ మారుతి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్‌గౌడ్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా మొక్కలు నాటాం : ఏపీఓ రాజు



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నేడు గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను పరిశీలించనున్న నేపథ్యంలో భారీగా మొక్కలు నాటామని ఏపీవో రాజు తెలిపారు. గత రెండు రోజుల నుండి కొత్తపల్లి నుండి గణపేశ్వరాలయం వరకు రోడ్డు కు ఇరు వైపులా దాదాపు 1500 మొక్కలను, కోటగుళ్లలో 2వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ డీఆర్డీఓ పీడీ నరేష్, పర్సనల్ పీడీ వసుమతి, ఎంపీడీఓ భాస్కర్ ఆదేశాల మేరకు ముమ్మరంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్లు దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ దగ్గరుండి మొక్కలు నాటిస్తున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షిస్తామని తెలిపారు.



గోదావరి నదిలో బోట్లు నడపొద్దు

- ఎస్సై చక్రపాణి

నవతెలంగాణ-మహదేవపూర్

గోదావరి నది ఉధతంగా ప్రవహిస్తున్నందున గోదావరి నదిలో బోట్లు నడపొద్దని ఎస్సై చక్రపాణి అన్నారు. సోమవారం మహదేవపూర్ మండ లంలోని కాళేశ్వరం గోదావరి నదిలో పడవలు నడిపే యజమానులను పోలిస్‌స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు సంబంధిత వ్యక్తులు, మావోయిస్టులకు సహకరించే వారిని పడవలో ఎక్కించుకుని గోదావరి దాటించడం లాంటి కార్యక్రమాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సివిల్ పోలీసులు ఉన్నారు.

నిధులు లేక ఉపాధ్యాయుల వెతలు !

- స్టేషనరీకి నిధుల కొరత...
- నిర్వహణ గ్రాంట్స్ ఆలస్యం
- సొంత డబ్బులతోనే సౌకర్యాల కల్పన

నవతెలంగాణ-మల్హర్‌రావు



సాధారణంగా ప్రభుత్వ పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం ఏడాదికి రెండు పర్యాయాలు స్కూల్ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తుంది. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు స్టేషనరీ కొనుగోలుతో పాటు పాఠశాలల నిర్వహణకు నిర్దేశించిన మెయింటే నెన్స్, స్కూల్ గ్రాంట్ నిధులు విడుదల కాలేదు. ఫలితంగా రిజిస్టర్లు, డస్టర్లు, చాక్‌పీస్‌ల కొనుగోలుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. మరికొన్ని పాఠశాలల్లో టీచర్లే సొంత డబ్బులు వెచ్చించి కొంతమేర సౌకర్యాలు సమకూర్చుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. గతంలో విద్యార్థుల సంఖ్య లెక్క ప్రకారం మెయిటేనెన్స్, స్కూల్ గ్రాంట్లను ప్రభుత్వం విడుదల చేసేది. ఈ విద్యా సంవత్సరం బడులు తెరిచి మూడు నెల లు గడుస్తున్నా నిధులను విడుదల చేసే విషయంలో ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

మండల వ్యాప్తంగా 5 జిల్లా పరిషత్,27 ప్రాథమిక, రెండు ప్రాతమికొన్నత,ఒక మోడల్ స్కూల్, ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 1836 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం ఏటా రెండు విడతలుగా అందించే గ్రాంట్స్‌తో పాఠశాలల్లో చాక్‌పీస్‌లు మొదలుకుని హాజరు రిజిష్టర్లు, ఇతర అవసరమైన సామగ్రి, ప్రయోగశాల రసాయనాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కానీ, నిధులు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండు విడతల్లో మంజూరు కావాల్సిన నిధులు

విద్యార్థుల సంఖ్య	రావాల్సినమొత్తం
1నుంచి 30మందికి	రూ. 10,000
31 నుంచి 100మందికి	రూ.25,000
101 నుంచి 250మందికి	రూ.50,000
251నుంచి1000పైన	రూ.75,000

ఈ నిధులు విడుదల చేయని కారణంతో బడుల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

నిధులు మంజూరు కాలేదు

గత ఏడాది చివరి వరకు పాఠశాలల నిర్వహణ నిధులు వచ్చాయి. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం అయిన నాటి నుంచి ఇంకా ప్రభుత్వం నుంచి గ్రాంటు విడుదల కాలేదు. ప్రస్తుతం సౌకర్యాలను తామే సమకూర్చుకుంటూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నాము. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి.

- మల్కా భాస్కర్‌రావు, ప్రాధానోపాధ్యాయుడు , తాడిచెర్ల హైస్కూల్

కట్టమల్లన్న దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

దేవాలయ భూముల రక్షిస్తా

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

ప్రజలు, ప్రభుత్వ పెద్దల సహకారంతో కట్టమల్లన్న దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ మహానగర 15వ డివిజన్ పరిధి లోని గొర్రెకుంటలో గల కట్ట మల్లన్న దేవాలయాన్ని మొట్ట మొదటిసారి సందర్శించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై భక్తులు, పూజరులతో చర్చించి దేవాలయ



ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాకతీయులకాలం నాటి దేవాలయాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేవాలయ భూములకు రక్షణ కలిపించేలా అభివృద్ధి పనుల ప్రణాళికను తన దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు నుండి లీడ్ లైబ్రరీ వరకు లిటరరీ జర్నీ ఎంతో స్ఫూర్తి

- జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్

నవతెలంగాణ-నర్సంపేట

ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఒంగోలు నుండి లీడ్ గ్రంథాలయం వరకు నిర్వహించిన ఈ సాహిత్య యాత్ర ఎంతో స్ఫూర్తినిచ్చిందని జానుడి లిటరరీ సంస్థ డైరెక్టర్స్ ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ నూకతోటి రవికుమార్, మల్లవరపు ప్రభాకర్ రావు, అజయ్, రెడ్డప్ప అన్నారు. ఒంగోలు కేంద్రంగా జానుడి లిటరరీ సెంటర్ ను నిర్వహిస్తున్నట్లు, లీడ్ గ్రంథాలయం నుండి తాము ఎంతో స్ఫూర్తిని పొంది లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించాలనే లక్ష్యంతో 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చినట్లు వారు తెలిపారు . తన సొంత ఇంటిని పిల్లల కోసం, పుస్తకాల కోసం కేటాయించి నిస్వార్థంగా సేవ చేస్తున్న రవికుమార్ దంపతులు రెండు రాష్ట్రాల్లో ఎందరికో స్ఫూర్తి అన్నారు. భవిష్యత్తులో జానుడి మరియు లీడ్ లైబ్రరీ సంయుక్తంగా రెండు రాష్ట్రాల్లో విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

బాలవికాస సేవలు అభినందనీయం

ప్రముఖ వైద్యురాలు నిఖత్

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభి నందనీయమని ప్రముఖ వైద్యు రాలు నిఖత్ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని గ్రామ వేదికలో బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో సోమవారం లక్ష్మి నరసింహ



ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నిఖత్ మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం వివిధ గ్రామాల్లో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైద్య శిబిరంలో 200మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి పిఆర్వో సుభాష్,పాషా సిస్టర్స్ ప్రసన్న,కష్ణవేణి,బాలవికాస ప్రతినిధులు, ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎస్సై బి.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో నకిలీ వ్యవసాయ మందులు విక్రయిస్తే ఆయా ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. మండలం లోని అన్నారం షరీఫ్ పరిధిలోని పెద్ద తండాలో నకిలీ ఎదుగుదల మందుతో ముప్పై



ఎకరాలు పత్తి పంట నాశనం అయింది. ఈ క్రమంలో సోమవారం సంబంధిత పురుగు మందుల, ఎరువుల విక్రయ యజమానులను పిలిపించి పలు సూచనలు చేశారు.టీ- ఫ్లవర్ స్టార్ మందులతో రైతులు ఎంతో నష్టపోతున్నారని, అలాంటి నకిలీ క్రిమిసంహారక మందులు, ఎరువులు అంటగడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంటలు దెబ్బతిన్న రైతులకు సంబంధిత షాపు యజమాని నుంచి నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

దాస్యం, నన్నపునేనిని కలిసిన నాయకులు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ వెస్ట్, ఈస్ట్ మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, నన్నపునేని నరేందర్ లను శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ యూత్ నాయ కుడు బొమ్మగాని జస్వంత్ తన పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు వినయ భాస్కర్,



నరేందర్ ల ఆశీర్వాదం తీసుకున్నాడు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్, బుద్దే వెంకన్న నాయకులు రామ్మూర్తి, సౌరం కళ్యాణ్, సౌరం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

బండి హరీష్‌ను మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో చెన్నారావుపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో ఉన్న బండి హరీష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ అన్నారు. లింగగిరి గ్రామంలో యూత్ సభ్యు లందరికి ఐవైసి యాప్ మెంబర్ షిప్ గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బల పరిచిన అభ్యర్థి బండి హరీష్‌ని 35ఏళ్ల లోపు ఉన్న యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోని ఆన్ లైన్ విధానంలో నెంబర్ 4మీద ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ సర్పంచ్‌లు మాధారపు భాస్కర్, చంద్రయ్య, నాయకులు బొమ్మనపెళ్లి గణేష్, చీకటి రాజు, చిన్న సోమయ్య, తాడెం ప్రభాకర్, మల్లం వేణు, కుక్కల అశోక్, ప్రణయ్, రఘు, ప్రవీణ్, రామకష్ణ, ప్రశాంత్, యాకంతం, రాజు, కార్తీక్, అరుణ్, రాకేష్, అఖిల్, శేఖర్, అజయ్, ప్రేమ్, కరుణాకర్, అనిల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

లింగాపురం గ్రామానికి చెందిన పసునూటి భాగ్య అనారోగ్యంతో మర ణించగా ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతు రాలి కుమార్తె పసు నూటి కావ్యకు రూ.5వేలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్య



క్రమంలో లింగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్, తప్పెట సూరయ్య తప్పెట స్వామి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ తాళ్లపెల్లి స్వామి, ముదిగొండ చంద్రమౌళి, నమిండ్ల యాకయ్య, రాజబోయిన ఐలయ్య, తలబోయిన యాకయ్య, తలబోయిన కుమారస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో సోమవారం వాహనదారులకు, గ్రామ స్తులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా రోడ్డు ప్రయాణ భద్రతా చర్యల్లో భాగంగా, వాహన పత్రాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై వాహన దారులకు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ సామాజిక పురోగతికి పునాది

ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సామాజిక పురోగతికి సైన్స్ పునాదిగా నిలుస్తుందని ఎన్ ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా ఐదవ మహాసభ పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెండెం భాస్కర్ అధ్యక్షతన ప్రారంభమైన మహా సభలకు ముఖ్యఅతిథిగా ఎన్ ఐ టి రిటైర్డ్ ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దక్పథం శాస్త్ర ప్రచారం పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక 36 యేండ్లగా కషి చేస్తుందని అన్నారు. సైన్స్ పరిశోధన ఫలితాలను సామాన్య ప్రజల చెంతకు తీసుకెళ్లడానికి అనేక చైతన్య కార్య క్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ లేకుండా జీవకోటి మనుగడ సాధ్యం కాదని సైన్సే మన పురోగతికి పునాది అన్నారు. రాతియుగం నుండి రాకెట్ యుగంలోకి పరిణామం చెందినటువంటి నేటి సమాజం అనేక మూఢనమ్మకాల బారినపడి



తిరోగమనం వైపు ప్రయాణించడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి విజ్ఞాన ప్రపంచం లో నివసిస్తున్న మనం మేధావులు యువకులు మహిళలు విద్యార్థులు సమిష్టిగా కషిచేసి ప్రజలను మూఢ నమ్మకాల నుండి విముక్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిషేధ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహాసభ తనంతరం ప్రతినిధులు జేవీవీ వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోతె ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సుధాకర్, కోశాధికారిగా ఎం అశోక్ లు ఎన్నిక కాగా గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వీఎం.జయుడు, డాక్టర్ పెండెం భాస్కర్,ఉపాధ్యక్షులుగా పాచికంటి రమేష్, పీ. కుమార్ రెడ్డి, బీ. శ్రావణ్ కుమార్, ఏ. సుధాకర్‌రెడ్డి, వీ.మాధవి, ఎస్.జ్యోతి, కార్యదర్శులుగా ఇంద్రారెడ్డి, దుర్గాచారి, బీ.నరసింహా, శ్యాంసుందర్, ఏ.రాజు ఎన్నికయ్యారు. సబ్ కమిటీ కన్వీనర్ గా విద్యా విభాగం వీ. మాధవరెడ్డి, ఆరోగ్యం డాక్టర్ శంకర్ శాస్త్రి, ప్రచారం ఎస్ సురేష్, పర్యా వరణం బూర్గు నవీన్, పట్నాయక్ సమత, విభాగం ఎం మాధవి, సాంస్కతిక విభాగం చాగంటి యాకయ్య, చెకుముకి విభాగం అధ్యక్షులుగా ఎండీ.రాయబోస్ సోషల్ మీడియా ఎస్ సురేష్, సోషల్ జస్టిస్ జీజుల సాగర్, ఆడిట్ సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులుగా ఎం రమణారెడ్డి బీ. రఘుపతి, బికిరియా, పాక శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, గోకా రామస్వామి, గుంటి రామచందర్, ఎండీ.అలీ, జిల్లా పరిశీలకులు ఏం వెంకటేష్ ఏ భద్రయ్య, కొర్ర రమేష్, టీ.చక్ర పాణి, ప్రతినిధులు హాజరైనారు మహాసభలకు సౌహార్ద ప్రతినిధిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ బిక్షపతి హాజరయ్యారు.

కన్నుల పండుగగా శ్రీకష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

శ్రీకృష్ణుడి జన్మదినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా సోమవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో ఘనంగా నిర్వ హించారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్, ప్రధాన ఉపాధ్యాయురాలు కోడం సవిత సంయుక్తంగా ప్రారంభించి నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో పాఠశాలకు హాజరై కనువిందు చేశారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ దశావతారాలలో ఒకటైన శ్రీకృష్ణ జన్మ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉట్టి కొట్టు వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ఆనందోత్సవాలతో నిండిపోయింది. అనంతరం ఏర్పా టు చేసిన సాంస్కతిక నత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్‌లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. సాంస్కతిక కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోమాతకు విశేష పూజలు జరిపారు. గోమాతకు షోడశోపచార పూజ చేసి పండ్లు కూరగాయలు నివేదించారు. కృష్ణ అష్టోత్తర శతనామార్చన చేశారు. శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని రుద్రాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు శాస్త్రి ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు, జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రి పర్యవేక్షణలో పండితులు గోపాలకష్ణమూర్తి శర్మ నిఖిల్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతి నిధులు, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు గన్ను సత్యం, గన్ను కష్ణ, కిషన్, గుమ్మడవల్లి లక్ష్మీనారాయణ, బోల్ల శివకుమార్, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు..

కాశిబుగ్గ : వరంగల్ నగరంలోని లక్ష్మీపురం ప్రాంతానికి చెందిన కేతన్ కాన్వెంట్ పాఠశాలలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కూచన విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ఎప్పటికైనా చెడుపై మంచి విజయం సాధిస్తుందని నాడు శ్రీకష్ణుడు చెప్పాడని గుర్తు చేశారు. విద్యార్థులు శ్రీకష్ణుడు, సత్యభామ, రాధా, గోపికలు, యశోద, కుచేలుడు, కంసుడు వంటి వేషధారణతో పాఠశాలకు రావడం ఆకట్టుకున్నాయి.

నేడు,రేపు జిల్లాలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పర్యటన

ఏర్పాటును పరిశీలించిన మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళ, బుధ వారాల్లో ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయం, పర్యాటక ప్రాంతమైన లక్న వరంతో పాటు భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోట గుళ్లను సందర్శించ నున్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ లతో కలిసి లక్నవరం, రామప్పలో ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ఉదయం 11-30 గంటలకు ములుగు సమీపంలోని ఆర్ అండ్ బి గెస్ట్ లో చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం 12 నుంచి 1:00వరకు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో కొద్దిసేపు



మాట్లాడతారు. అనంతరం మధ్యాహ్నం 1-00 గంటల నుంచి 3-00 గంటల వరకు రచయితలు కళాకారులతో జాతీయ, రాష్ట్ర అవార్డు గ్రహీతలతో చర్చించి భోజనం చేస్తారు.3 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు యునిస్కో గుర్తింపు పొందిన, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయం, భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు. సాయంత్రం 6-30 గంటలకు గోవిందరావుపేట మండలం లక్నవరంలోని రిసార్ట్స్ చేరుకొని అక్కడే విడిది చేస్తారు. తిరిగి బుధవారం ఎనిమిది గంటలకు బయలుదేరి వరంగల్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గెస్ట్‌హౌస్ 9-15కు చేరుకుంటారు.

గోవిందరావుపేట లక్నవరంలో ఏర్పాట్ల పరిశీలన

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా లక్నవరం సరస్సును సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ గ్రామీణ నీటి సరఫరాల శాఖ మంత్రి మంత్రి సీతక్క ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి ఏర్పాట్లు జరుగుతున్న తీరును నిశితగా గమనించి పలు సలహాలు సూచనలు చేశారు. బోటులో ఐర్లాండ్లను సందర్శించే నేపథ్యంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రహదారులకు ఇరు వైపులా ఎక్కడ పిచ్చి మొక్కలు చెత్త లేకుండా చేస్తున్న పనులను పరిశీలించి పంచాయతీరాజ్ అధికారులకు సలహాలు ఇచ్చారు. లక్నవరం పర్యాటక కేంద్రం సుందరీకరణ పనులను కూడా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్, స్థానిక తహసిల్దార్ సజన్ కుమార్, ఆర్ ఐ రాజేందర్ పాల్గొన్నారు.

సంఘ విద్రోహక చర్యలకు పాల్పడితే చర్యలే

ఏసీపీ నందిరాం నాయక్

నవతెలంగాణ-వరంగల్

సంఘ విద్రోహక చర్యలకు,చట్టానికి వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఏసీపీ నంది రామ్ నాయక్ అన్నారు. వరంగల్



మట్టేవాడ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వివరాలు వెలువరించారు. రంగసాయపేటకు చెందిన సుల్తాన్ అనే వ్యక్తి ఎస్ఆర్ ఎస్పి కెనాలు, డీఎం హెచ్ఓ కార్యాలయం సమీ పంలో ఒక వ్యక్తిని కత్తి చూపి బెదిరించి అతని వద్ద నుండి రూ.10వేలు లాక్కోగా సోమవారం ఎండి షారుక్‌ని పట్టుకొని అతని వద్ద నుండి రూ.1000లు, కత్తిని రికవరీ చేసామని తెలిపారు. అతని మీద రౌడీషీట్ కూడా ఓపెన్ చేయనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఐ గోపి, ఎస్ఐలు నవీన్, సాంబయ్య పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ గ్రామాన ప్రతి ఇంటిలోనూ మహిళలు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ వేసి సాక్షాత్తు శ్రీకృష్ణుడు ఇంట్లో ప్రత్యక్షమైనట్లుగా అనుభూతితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ రవీందర్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాడులాగు, ఉట్టి కొట్టే పోటీలను నిర్వహించారు. గ్రామ గ్రామాన యాదవ సంఘాల ఆధ్వర్యంలో స్తంభం ఎక్కడం ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలను అలాగరంగా జనుల మధ్య విహెచ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

తాడ్వాయి : మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల బంజర ఎల్లాపూర్ (చౌలేడు) అంగన్వాడి కేంద్రంలో సోమవారం అంగన్వాడి టీచర్ పి విజయ శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కష్ణాష్టమి వేడుకలతో అంగన్వాడి కేంద్రంలో పండుగ వాతా వరణం నెలకొంది. అంగన్వాడి కేంద్రాలకు విచ్చేసే చిన్నారులను చిన్ని కృష్ణుని గోపికల వేషధా రణలో అందంగా ముస్తాబ్ చేసి అలంకరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టినికొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం : మండల కేంద్రంలో శ్రీ కష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారా మచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు నాగేశ్వ రావు శర్మ సూర్యనారాయణ శర్మ మణికంఠ శర్మ లు శ్రీకష్ణుడికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రామాలయంలో శ్రీకష్ణుని భజనలు చేస్తూ సాయంత్రం శోభాయ మన యాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ట్టి కొట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి బహుమతి 601రూ. ద్వితీయ బహుమతి 501 రూ.తతీయ బహుమతి 401 రూ.లను చిన్నారులే గెలుచుకొని ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో అలవాల శ్రీనివాస్ దీనబంధ స్వామి, కత్తెర శ్రీను, కందకట్ల రమేష్, రవి, పెండ్యాల సంతోష్, రాము, వైకుంఠం, కష్ణదాస్, రవితేజ, బాల్యప్రసాద్, నాగేశ్వరరావు, సత్యం పాల్గొన్నారు.

మ్యూచువల్ బదిలీల్లో సడలింపులు ఇవ్వాలి

యూటీఎఫ్ జిల్లా నాయకుడు గడ్డం శ్రీనివాస్

నవతెలంగాణ-మంగపేట

ఉపాధ్యాయ పరస్పర బదిలీలలో 317జీఓతో ఎఫెక్ట్ అయినవారు కచ్చితంగా ఉండాలని పెట్టిన నిబంధనలో ప్రభుత్వం సడలింపును ఇచ్చి పరస్పర బదిలీల సహజత్వాన్ని కాపాడాలని యూటీఎఫ్ జిల్లా నాయకుడు గడ్డం శ్రీనివాస్ సోవారం ఒక ప్రకటనలో కోరారు. మ్యూచువల్ బదిలీలు గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా జరిగేవని వేరు వేరు జిల్లాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇలా పరస్పర బదిలీల్లో తమ సొంత జిల్లాల్లో పనిచేసే అవకాశం దొరికేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పెట్టిన నిబంధనల వల్ల



ఈ బదిలీల్లో సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులు తమ సీనియరిటిని కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 370పై వేసిన కమిటీ ఈ విషయాన్ని సూక్ష్మంగా పరిశీలన చేసి పరస్పర బదిలీల్లో ఉపాధ్యాయులకు సర్వీసు రక్షణ కల్పిస్తూ తగిన న్యాయం చేయాలని శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో కొమరం నాగభూషణం, జి అనిల్ కుమార్ మాచర్ల బిక్షపతి నాగరాజు మల్లెం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య

నవతెలంగాణ-ములుగు

యూనిఫైడ్ పెన్షన్ కాదు, మాకు పాత పెన్షన్ కావాలని టీపీటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీం పేరుతో కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టిందనీ,ఏప్రిల్ ఒకటి 2025 నుండి అమల్లోకి వస్తుందనీ అన్నారు. 25ఏండ్ల సర్వీసు చేసిన ఉద్యోగి చివరి 12 నెలల జీతంలో 50శాతం పెన్షన్‌గా చెల్లిస్తారనీ, ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పెరిగినప్పుడు పెన్షనర్లకు కూడా పెరుగుతుందనీ, గతంలో వలెనే గ్రాట్యూటీ కూడా ఉంటుందన్నారు.ఆరు నెలల సర్వీస్కు ఒక నెల జీతం కరువుభత్యంలో 10 శాతం అదనపు గ్రాట్యుటిగా చెల్లిస్తారనీ, అయితే సిపిఎస్ పథకంలో వలెనే ఉద్యోగ జీతంలో నుండి 10 శాతం మినహాయింపు ఉంటుందన్నారు.ఇది సిపిఎస్ కు మరో రూపమే తప్ప పాత పెన్షన్ విధానం కాదన్నారు.కార్యక్రమంలో వైనాల స్వామి,బి .రమేష్ ,ఉప్పసామి, రఘురాం తదితరులు ఉన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదును విజయవంతంగా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్‌గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని ముమ్మరంగా ప్రా రంభించారు. ఈ సందర్భంగా రణదీప్ గౌడ్ సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు.



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఇస్సర్ ఖాన్‌ను, నియోజకవర్గ అధ్యక్షుడిగా మారం సుమన్‌రెడ్డిని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అశ్విన్‌రాథోడ్‌ను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గొంది కిరణ్, కిరణ్, సాయి, విష్ణుతేజ, రాకేష్, బన్నీ, రవితేజ పాల్గొన్నారు.

ఊకె సమ్మక్క అంత్యక్రియలు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బిపియం (బ్రాంచ్ పోస్ట్ మాస్టర్) ఊకే నాగేశ్వరరావు తల్లి ఊకే సమ్మక్క అంత్య క్రియలు సోమవారం అశ్రు నయ నాలతో, జనసముద్రంతో కొన సాగాయి. అనారోగ్యంతో ఆది వారం మృతి చెందగా, సోమ వారం అంత్యక్రియలు సొంత గ్రామంలోని స్మశాన వాటికలో



జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రముఖులు, పలు ప్రజా సంఘాల నేతలు సమ్మక్క అంత్యక్రియలకు హాజరై మతదేహానికి నివాళులర్పించారు. అశ్రు నయనాల మధ్య సమ్మక్క అంత్యక్రియలు ముగిశాయి.

ఎస్సైకి యాదవుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను మండ లంలోని చింతనెక్కొండ శ్రీకృష్ణ యాదవ సంఘం వ్యవస్థాపకులు వేల్పుల రాజు, శ్రీ కష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు బండి అశోక్, రాక్స్ యూత్ అసోసియేషన్ అధ్య క్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు తరుణ్ ఎస్సైని కలిసి శాలువాతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ప్రజా సంఘాల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన నరుకుడు యాకమ్మ ఇటీవల మతి చెందగా సోమవారం దశదిన కార్యక్రమాన్ని పురస్క రించుకొని ప్రజా సంఘాల నాయకులు మృతురాలు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలి పారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
మంగళవారం ఆగస్టు 27, 2024 www.navatelangana.com

గంజాయి స్మగ్లర్‌పై పీడీ యాక్ట్



నవతెలంగాణ-దామెర

గంజాయి స్మగ్లర్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కోరికొత్తపల్లి గ్రామానికి చెందిన గజ్జి సహదేవ్ రాజుపై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా జారీ చేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను శాయంపేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రావు, దామెర ఎస్సై కొంక అశోక్ నిందితుడికి పరకాల సబ్‌జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. నిందితుడు గత జూన్ 8న మరో ఇద్దరు నిందితులతో కలిసి ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా టాస్క్‌ఫోర్స్, దామెర పోలీసులు సంయుక్తంగా కలిసి ఈ ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు రూ.50 లక్షల విలువగల 192 కిలోల గంజాయి, ఒక కారు, మూడు సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకొని జైలుకు తరలించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో మత్తుపదార్థాల అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతుందని ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

శివాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణ పనులను సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. శివాలయం అంతా కలియ తిరిగి చూశారు. ఆలయంలో ప్రతిష్టించే నూతన విగ్రహాలతోపాటు, ధ్వజస్తంభ ఏర్పాటు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయనిర్మాణం కోసం అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తానన్నారు. ఎమ్మెల్యేవెంట శివాలయం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రాజేష్‌కు నేతల ఘన నివాళి



నవతెలంగాణ-ఆత్మకూరు

అమెరికాలో మతి చెందిన ఏరుకొండ రాజేష్ భౌతికకాయాన్ని సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆత్మకూర్‌లోని వారి నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. ఆగస్టు 15న అమెరికాలో మతి చెందిన ఏరుకొండ రాజేష్ మతదేహాన్ని వారి స్వగ్రామం ఆత్మకూర్ కు తీసుకొని రాగా సోమవారం ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల పార్థివ దేహాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ మతి వార్త తెలియగానే ఆయన మతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు తాను జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి కార్యాలయంతో ఫోన్లో మాట్లాడడం జరిగినదని స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి వచ్చేలా కృషి చేసిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువులు, మంచి ఉద్యోగం కోసం అమెరికాకు వెళ్లిన రాజేష్ విగత జీవిగా తిరిగి రావడం బాధాకరమని వారి కుటుంబానికి తీరనిలోటన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కందిబండ (నీరుకుళ్ళ) గ్రామానికి చెందిన అర్షం గోపయ్య గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 15న గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొన్న కంది బండ గ్రామ కమిటీ నాయకులు, యూత్ కమిటీ సభ్యులు, విద్యావంతులు మేధావులు రాజకీయ నాయకులు, గ్రామస్తులు మృతుని కుటుంబానికి సోమవారం రూ.11 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి తన సానుభూతిని గ్రామకమిటీ సభ్యులు వ్యక్తం చేశారు. కంది బండ గ్రామ కమిటీ తరపున ఆర్థిక సహాయాన్ని మతిని భార్యా సరోజన, కుమారులు స్వామి, లక్ష్మన్ కు అందరూ కలిసిమృతుని కుటుంబానికి అందచేశారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో కందిబండ గ్రామ కమిటీ నాయకులు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూనిఫైడ్ పెన్షన్ కాదు పాత పెన్షన్ కావాలి

నవతెలంగాణ-సుబేదారి

యూనిఫైడ్ పెన్షన్ కాదు,పాత పెన్షన్ కావాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీంపేరుతో కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇది ఏప్రిల్ ఒకటి 2025 నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. 25 ఏళ్ల సర్వీసు చేసినఉద్యోగి చివరి 12 నెలల జీతంలో 50 శాతం పెన్షన్‌గా చెల్లిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పెరిగినప్పుడు పెన్షనర్లకు కూడా పెరుగుతుంది. గతంలో వలెనే గ్రాట్యూటీ కూడా ఉంటుంది. ఆరు నెలల సర్వీస్కు ఒక నెల జీతం కరువు భత్యంలో 10శాతం అదనపు గ్రాట్యు టిగా చెల్లిస్తారు. అయితే సిపిఎస్ పథకంలో వలెనే ఉద్యోగ జీతంలో నుండి 10 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. ఇది సిపిఎస్‌కు మరో రూపమేతప్ప పాత పెన్షన్ విధానం కాదని కడారి భోగేశ్వర్ అన్నారు. స్టాక్ మార్కెట్లలో పెట్టిన డబ్బుపై పెన్షన్ ఇవ్వడానికి సరిపడినంత ఆదాయం రాకపోతే ప్రభుత్వం భరిస్తుంది. ఇందుకు గాను ప్రభుత్వ వాటా14శాతం నుండి 18.5 శాతానికిపెంచవలసి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతం లో ప్రకటించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ వంటిదే కానీ మరొకటి కాదు కొత్త సీసా లో పాత సారాయి వంటిదే ఈ స్కీం అని అన్నారు.

కేవలం ఐదేళ్ల ప్రజా ప్రతినిధులుగా పనిచేసినందుకు శాసనకర్తలు అయిన మీరు ఏక వాక్య ఆమోదంతో జీవితకాల పెన్షన్ ఇష్టంఉన్నప్పుడల్లా నచ్చినంత మేరకు పెంచుకుంటారు. కానీ అపాయింట్ మెంటు నుండి విరమణ వరకు జీవితమంతా ప్రభుత్వానికి దారపోస్తే,చివరికి గ్యారంటీ లేని సిపిఎస్ విధానం మాదిరి గా కొత్త పేరుతో అదేవిధానం అమ లు చేయుట అశాస్త్రీయమన్నారు. సిపిఎస్ రద్దు కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తుంటే, అటువైపుగా ఆలోచన చేయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీంను కేంద్రం ప్రవేశ పెట్టిందన్నారు.

విలీన గ్రామాలకు ఆర్ఓఆర్- 2024ను వర్తింప చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న ఆర్ఓఆర్ -2024 చట్టంలో గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటి పరిధిలోని 32 విలీన గ్రామాల్లోని సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన రైతులకు అవకాశం కల్పించి పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేయాలని ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ చెందిన పట్టా, అసైన్డ్, ఇనాం, భూదాన్ భూములన్నింటిని కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా క్రమబద్ధీకరించడానికి అవకాశం కల్పించాలన్నారు. కొత్త చట్టం అమలుకోసం ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకోవాలని, ఇందుకు రెండు నెలల దాకా గడువును పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, రైతుసంఘం నాయకుడు నేరెళ్ల బస్వారెడ్డి, ఏబీఎస్ నాయకులు పోలేపాక మల్లేశం, మోరే ఐలయ్య, కొలిపాక రమేష్, మంద ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక బీమాలో ప్రైవేట్ కంపెనీలు వద్దు

- **భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బీ.వెంకన్న**



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే లేబర్ క్లైమ్ముల నిర్వహణ బాధ్యతను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించు కోవాలని యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) హనుమకొండ జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డేపల్లిచర్చి లేబర్ అడ్డలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా నిర్వహించే సంక్షేమ పథకాలను, లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికునికివర్తించే వివాహ పథకం, ప్రసూతి ఆర్థిక సహాయం రూ. 30వేలు , సహజ మరణానికి రూ. 1.30లక్షలు, ప్రమాద బీ మా రూ.6,30లు ఇప్పటివరకు అమలవుతున్నాయి. ఈ సంక్షేమ పథకాల నిర్వహణ బాధ్యత నుండి తప్పుకొని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి, ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందని వెంకన్న తీవ్రంగా విమర్శించారు.

భవన నిర్మాణ సంక్షేమ పథకాల అమలులో అవినీతి జరుగుతుందనే నెపంతో, అవినీతి జరగకుం డా ఉండడానికే ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెడుతున్నామని తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారు. మన దేశంలోగాని మన రాష్ట్రంలోగాని అవినీతి జరగని డిపార్ట్మెంటు ఏమైనా ఉన్నదా అని వెంకన్న ప్రశ్నించారు. వెనకటికి ఒకడు ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లునే తగలబెట్టుకున్న చందంగా మన ప్రభుత్వ తీరు ఉందని అన్నారు. అవినీతిని అరికట్టడానికి సరైన పర్యవేక్షణ, అడ్వైజరీ కమిటీలు వేసి అరికట్టాలి తప్ప, ఆ వ్యవస్థనే నాశనం చేయడం సరైంది కాదని విమర్శించారు. ప్రమాద బీమా కింద ఇచ్చే రూ.6.30 లక్షలను రూ.5 లక్షల కి తగ్గించడం సరైంది కాదని, ఇది కార్మికులకు తీరని ద్రోహం అని, వెంకన్నవిమర్శించారు. కావున వెంటనే టెండర్ విధానం ద్వారా లేబర్ క్లైమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా, సిఐటియు ఆధ్వర్యంలో ఇతర భవన నిర్మాణ కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, కోటి, కార్మికులు పాల్గొన్నారు.

కట్టుకాల్వల్లో గుర్రపు డెక్కను తొలగించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఉన్న రాతిమాటు నుండి పుట్టినటువంటి కట్టు కాలువ దాదాపు 6 కిలోమీటర్లు పెంచికలపేట శివారులో ప్రవహిస్తుంది. ఈ కాలు కింద బంధంపల్లె, పెద్దాపూర్, కామారం, పెంచికల పేట, కేశవపూర్, ఆత్మకూరు, నీరు కుళ్ళు గ్రామాల రైతులకు దాదాపు 600 ఎకరాలకు నీరు అందిస్తుంది. ఈ కాల్వ 6 కిలోమీటర్ల ప్రవహించి పాయ చెరువులో కలుస్తుంది. ప్రభుత్వాలు పట్టించుకోక పోవ డం మూలాన కాలువలో గుర్రం డెక్క, గడ్డి, చెట్లు చేమలు మొలవడం వలన నీళ్లు కాలువ నుండి రాక రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కొంత మంది రైతులు తిండి గింజలుకైన రైతులు నీటి కోరతతో నాటు వేయక వదిలివేశారు. కొంతమంది రైతులు నాటు వేసి నీళ్ళు రాక బాధలు పడుతున్నారు.

నాటు వేసుకున్న కొంతమంది రైతులు డబ్బులు పోగు చేసి జేసిబి సహాయంతో గుర్రం డెక్కన్ చెట్లను తొలగిస్తూ తమ పంటలు పండించుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. అప్పుల పాలు అవుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇదే గ్రామానికి చెందిన వారు. ఆయనకు కూడా ఈ కాల్వ కింద పొలాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. దయచేసి రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే చొరవ చూపి కాలువను రిపేరు చేయించి మన గ్రామాల రైతులను కాపాడాలని కోరుకుంటున్నారు. ఈ కాలువను చిట్టే రవి, మందపల్లి రవీందర్, మరికొందరు రైతులు కలిసి జెసిపి తో రిపేరు చేయిస్తున్నారు.

వీరికి రైతులు సహకరించాలని, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కట్టు కాలువ రిపేర్ కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు













మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ...

హనుమకొండ చౌరస్తా : బాల సముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణజన్మా ష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మల్లికాంబ మనో వికాస కేంద్రంలోని చిన్నారులతో కలసి కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావం తో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటికలియుగం లోనూ మనకు గొప్ప ప్రే రణనిస్తాయని తెలిపారు.

శ్రీకృష్ణుడు ప్రవచించిన గీతకేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమి తం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని పేర్కొ న్నారు. అనంతరం కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాలనీలో ....

నయీంనగర్ : చిన్నా పెద్దలు అనే వ్యత్యాసం లేకుండా కృష్ణాష్టమి వేడుకల్లో ఆర్టీసీ కాలనీ ఫేస్2 కాలనీ వాసులు పాల్గొన్నారు. పిల్లలు గోపిక, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేస్తూ ఉట్టికొట్టే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, నాగన్న, రమేష్, సతీష్, కిషోర్, కాలనీ వాసులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్‌లో...

శాయంపేట : మండలంలోని గట్లకానీపర్తిలోని నాగార్జున స్కూలులో శ్రీ కష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం విద్యార్థులు గోపికలు, శ్రీకష్ణుని వేషధారణతో ఆలరించారు. సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఉట్టి కొట్టే పోటీలను నిర్వహించగా బస్వోజు శ్రీరామ్ తేజ మొదటి స్థానంలో నిలిచి 1,016 నగదు పురస్కారం అందుకున్నాడు. ద్వితీయ స్థానంలో మడికొండ అభిరాం రూ.516, తృతీయ స్థానంలో మోరే రాణాప్రతాప్ రూ.316, కన్సోలేషన్ బహుమతి పల్లెబోయిన వర్షిత్ రూ.216 అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ వినీష్, ఉపాధ్యాయులు రమేష్, రజని, శైలజ, మానస, నాలి, కోమల, వనజ పాల్గొన్నారు.

పద్మశాలీ యువసేన ఆధ్వర్యంలో

శాయంపేట గ్రామంలోని పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో శ్రీ కష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ని గాంధీచౌక్, అంబేద్కర్ సెంటర్లో వేడుకలను ఏర్పాటు చేయగా, యువకులు ఉత్సాహంగా పాల్గొని డిజె సౌండ్స్ నడమ పాల్గొని ఉత్కంఠ భరితంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టగా, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ వేడుకలలో యువసేన అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోరంటల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి బాసాని బాలకృష్ణ, వనం దేవరాజ్, గొట్టిముక్కల రాజేష్, బాసాని రాజు పాల్గొన్నారు.

మత్స్యగిరి స్వామి దేవాలయంలో

శాయంపేటలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానంలో శ్రీకష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు శ్రీకష్ణుడి పంచలోహ విగ్రహానికి పంచామృ తాలతో అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సామల బిక్షపతి, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



నవతెలంగాణ-నయీంనగర్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కర్ణాటక రాష్ట్రం శివ మొగ్గలో ఈ నెల24, 25 తేదీల్లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హనుమకొండ జిల్లాకు చెందిన బీఎంఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఆరు బంగారు పతకాలు, మూడు సిల్వర్ పతకాలు గెలిచి జిల్లాసత్తా చాటారు. కాగా వారంతా సోమవారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ కడియం కావ్య నివాసంలో కలిశారు. కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణ కోసమేకా కుండా, శారీరక, మానసిక దఢత్వాన్ని ఇస్తుందన్నారు. కరాటేతో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరిగి చదువులో సైతం రాణించే అవకాశం ఉందని, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అఘాత్యాలను దృష్టిలో ఉంచుకొని అమ్మాయిలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఎలబోయిన సంపత్ రాజుకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 24వేల చెక్కును వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య సోమవారం లబ్ధిదారుడికి అందించారు. అనంతరం కడియం కావ్య -నజీర్ దంపతులకు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ పుష్పగుచ్ఛం అందచేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీంమాలిక్, మోయిన్, సంపత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మార్నేని పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండల కేంద్రానికి చెందిన బొల్లపెల్లి రామస్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన బొల్లపెల్లి శేఖర్‌గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పరామ ర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ

మడికొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న 13 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ కుటుంబ విషయాలలో భూతగాదాలలో తలదూర్చరాదని, మంచిప్రవర్తనతో జీవించాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, హింసకు గురిచేసినా తక్షణ చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. రౌడీషీటర్ గా పేరొందిన వారిపై నిరంతరం నిఘా పెడతామని, ఏచిన్న తప్పు చేసినా ఊరుకోమని, మారకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు


నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ



కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ డీజిల్ కాలనీలో పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు పలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసి తొట్టెబండి ఊరేగింపు, ఫలహారం బండి, పోతురాజుల రథయాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కార్యక్రమాల ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారికి మొక్కులు సమర్పించి తెలంగాణ రాష్ట్ర ,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలు సుఖసంతోషాలతోటి, ఆయురారోగ్యాలతోటి, సకాలంలో వర్షాలు పడి రైతులకు పంటలు బాగా పండి అందరూ అభివద్ధి చెందాలని కార్మిక కర్షకులకు కూలీలకు చేతునిండా పనులు దొరకాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెలవిజయ్ కుమార్ ,మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్ ,సత్యవరం మధుకర్, చిన్న, నాగరాజు, సాయిరాజ్, హేమంత్ ,వంశీ ,చింటూ ,విజయ్, గిరి, ప్రవీణ్, భక్తులు, జంగాఅభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కారుణ్య'లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



కారుణ్య హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయని ప్రిన్సిపాల్ పి.అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సోమవారం హనుమకొండ, హంటర్ రోడ్డు కారుణ్య హై స్కూల్ కృష్ణాష్టమిలో భాగంగా పిల్లలు రాధ క్రిష్ణ వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లలు రాధకృష్ణ పాటలపై నృత్యాలు చేసి, ఉట్టి సంబరాల్లో ఉల్లాసంగా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
మంగళవారం ఆగస్టు 27, 2024 www.navatelangana.com

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 7 నుండి జరిగే గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పాలకుర్తి ఎస్సై ఎం.లింగారెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ లకు సూచించారు. సోమవారం ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపాలను గ్రామాలతో పాటు పట్టణాలలో రోడ్డుపై ఏర్పాటు చేయరాదని సూచించారు. రోడ్డుపై గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తే వాహనదారులకు ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మండపాల వద్ద ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అనుమతులతో పాటు మండపాలను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద నోక్ బుక్స్‌ను ఏర్పాటు చేసి వాలంటీర్ల పేర్లను పొందుపర చాలన్నారు. మండపాల వద్ద పేలుడు పదార్థాలను ఉంచరాదని, మండపాల పక్కనే డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద చిన్న బాక్సులను ఏర్పాటు చేసుకోవాలి తప్ప డీజేసౌండ్స్‌కు అనుమతులు లేవని, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల ఏర్పాటు కోసం స్థలం యజమానితో పాటు సౌండ్ సిస్టంకు ఏసీపి అనుమతి, విద్యుత్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు.
భక్తి గీతాలు ఆలపించే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, ఎక్కువ శబ్దం వచ్చే విధంగా డిజె సౌండ్స్ పెట్టరాదు అన్నారు. మండపాల వద్ద మద్యపానాన్ని వాడరాదని, ఒకరినొకరు మనుషులను వ్యక్తిగతంగా కించపరిచే విధంగా ప్రసంగాలు చేయరాదని సూచించారు. పోలీసు నిబంధనలో ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై లింగారెడ్డి స్పష్టం చేశారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



నవతెలంగాణ-పాలకుర్తి
వృత్తిరీత్యా ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, రైతులకు సేవలందించడంలో అందుబాటులో ఉండాలని ఈరవెన్ను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ సూచించారు. మండలంలోని ఈరవెన్ను క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించిన పెద్దూరి శ్రావణి బదిలీపై స్టేషన్ ఘన్పూర్ మండలం తాటికొండ కు బదిలీపై వెళ్లడం, వీర వెన్ను క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగూడెం వ్యవసాయ విస్తరణ అధికారి దీపక్ బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం ఈరవెన్ను రైతువేదిక వద్ద శ్రావణికి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. దీపక్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రైతులకు వచ్చే రాయితీలను ఎప్పటికప్పుడు రైతులకు అందే విధంగా కృషి చేశారని తెలిపారు. పంటల సంరక్షణపై రైతులకు ఎప్పటికప్పుడు చైతన్యం చేశారని అన్నారు.
పంటల నమోదు వివరాలతో పాటు రైతు రుణమాఫీ, రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలను రైతులకు అందించడంలో ఏఈఓ శ్రావణి కృషి అభినందనీయమన్నారు. ఈ రెవెన్యూ క్లస్టర్ సలహా లోనే తాటికొండ క్లస్టర్లో రైతులతో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి బుచ్చమ్మ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు ఏదునూరి మదర్, అనంతుల వెంకటేశ్వర్లు, అనుముల రమేష్, పొన్నాల రవి, తుడుసు మల్లేష్, ఎల్లస్వామి, గాదరి ఇస్తారి, కొనకటి ఎల్లయ్య, సోమయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం కమిటీ



నవతెలంగాణ-లింగాలఘణపురం
టీఎన్‌జీవోస్ జిల్లా కార్యాలయంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, జనరల్ సెక్రటరీ పెండేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘము నూతన జిల్లా కమిటీ ఎన్నుకొన్నారు. సోమవారం జిల్లా నూతన కమిటీలో లింగాలఘనపురం మండలం లోని నెల్లుట్ల పంచాయతీ కార్యదర్శికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లా గౌరవ అధ్యక్షునిగా రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీగా బొట్ల శంకర్, జాయింట్ సెక్రటరీ గా సంతోషిమత, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీగా జీ.ప్రవీణ్ కుమార్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు, రాష్ట్ర పంచాయతీ సంఘం కన్వీనర్ ఎస్.బలరాం, కో-కన్వీనర్ వెంకట రమణ అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీ ఎన్నుకొనుటకు సహకరించిన పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భజన మండలి సభ్యుల నగర సంకీర్తన



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీరామ అంజనేయ భజన మండలి సభ్యులు, శ్రీ రామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు ఆధ్వర్యంలో శ్రావణ మాసాన్ని, శ్రీ కష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు గ్రామంలోని ప్రతి వీధిలో భక్తి గీతాలు ఆలపిస్తూ నగర సంకీర్తన చేశారు. మహిళలు మంగళహారతో స్వాగతం పలుకుతూ స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్, శ్రీరామదాసు భజన మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆదర్శ ఆదేశాల మేరకు గత తొమ్మిది సంవత్సరాలుగా శ్రావణమాసంలో నెలరోజుల పాటు గ్రామాలలో నగర సంకీర్తనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తడక సదానందం, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్లతో సంచరిస్తున్న వారిని కాజీపేట పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆదివారం కాజీపేట ఏరియాలో తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా కాజిపేట కూరగాయల మార్కెట్ ఏరియాలో ప్రక్కన ఉన్న ఖాళీస్థలంలో ముగ్గురు వ్యక్తులు వడల శ్రావణ్ కుమార్ , కిలారి శోభన్ కుమార్ (సోను), సయ్యద్ షకీర్ అలీ (ఫైజు) అనుమానస్పదంగా , వారి చేతిలో ప్లాస్టిక్ కవర్లతో వారు మమ్మల్ని చూసి భయపడి పారిపోతుండగా, వారిని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద ఎండు గంజాయి లభించినట్లు తెలిపారు. వీరు స్నేహితులు ఐనా సయ్యద్ సాహెద్ అలీ (టిక్కి), భైరబోయిన శ్రావణ్ లతో కలిసి ట్రైన్ లో భద్రాచలం కు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి 4.7 కిలోల ఎండు గంజాయిని ఖరీదు చేసి తిరిగి వరంగల్ కు తీసుకు వచ్చి తమకు విక్రయించినట్లు తెలిపారు. వారి వద్ద 4.7 కిలోల రూ.1,17,500లు విలువైన ఎండు గంజాయిని దొరికిందని సయ్యద్ సాహెద్ అలీ, భైరబోయిన శ్రావణ్‌లు పరారీలో ఉన్నారన్నారు. ఇన్స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి ఉత్తర్వు మేరకు ఇన్స్పెక్టర్ లవన్ కుమార్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారని అన్నారు.

గీతాశ్రమంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-జనగామ
జనగామజిల్లా కేంద్రంలోని గీతాశ్రమంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగ దేవాలయ అధ్యక్షులు శ్రీ కోడిపాక ప్రభాకర్ సమక్షంలో ఆలయ పూజారి పూజలు నిర్వహించగా అనంతరం ఓంసాయిగార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వంద మంది విద్యార్థులు శ్రీకష్ణ,గోపికా వేషధారణలతో పాల్గొని భగవద్గీత శ్లోకాల పఠనం చేశారు మైత్రేఈ నృత్య అకాడమీ సుకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. రవికాంత్ వ్యాఖ్యానం చేయగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమములో ఆలయ ప్రతినిధులు బాలరాజు, నాగరాజు, ధశరథం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థలకు హైడ్రాసెగ



- **తమ భూములు ఆక్రమించుకున్నారని స్థానికుల ఆరోపణలు ఆందోళనలు**
- **సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం**

నవతెలంగాణ-జనగామ
జనగామ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన హైదరాబాదులోని విద్యాసంస్థలపై హైడ్రా సెగ తగిలింది. అనురాగ్ విద్య సంస్థలు బఫర్ జోన్, ఎఫ్టిఎల్లో నిర్మించారని వాటిని కూలగొట్టేందుకు హైడ్రా సిద్ధమైందని సోషల్ మీడియాలో విస్తత ప్రచారం జరుగుతుంది. అలాగే దీనికి తోడుగా మేడ్చల్ జిల్లా వెంకటాపూర్ రెవెన్యూ గ్రామ శివారు పరిధిలోని 796 సర్వే నెంబర్లో తమ భూమిని గాయత్రీ ఎడ్యుకేషన్ సొసైటీ పేరిన అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టినట్లుగా తెలుస్తుం ది. కుంట్లూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తమ భూమిని పల్లా రాజేశ్వర్ రెడ్డి కబ్జా చేశారని ఆరోపిస్తూ స్థానికులతో కలిసి అనురాగ్ విద్యాసంస్థల వద్ద ఆందోళన చేపడుతున్న పరిస్థితి నెలకొంది.
గతంలో కూడా అనురాగ విద్యా సంస్థల బిల్డింగులు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో నిర్మించినట్లుగా ఆరోపణలతో పాటు మరికొందరు స్థానికులు తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ ఆందోళనలు చేసిన పరిస్థితి కూడా ఉంది. స్థానికుల ఆందోళనలతో పాటు మరోపక్క నాదం చెరువు ఎఫ్‌టిఎల్, అనురాగ్ విద్యాసంస్థలను నిర్మిం చినట్లు గుర్తించిన హైడ్రా దానిని కూల్చేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీనిని ఖండిస్తూ బీఆర్ఎస్ అధినేత హరీష్‌రావు రెండు రోజులక్రితం అనురాగ్ విద్యా సంస్థలకు సంబంధించి ఒక్కఇంచు కూడా ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ పరిధిలో లేదని, ఉన్నట్లుగా అధికారులకు గుర్తిస్తే వెంటనే డిస్మెంటల్ చేయడానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సిద్ధమని విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.
ఇవేమీ పట్టించుకోని హైడ్రా నాదం చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న అనురాగ విద్యాసంస్థల బిల్డింగును కూల్చేందుకు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాలన్నీ జనగామ జిల్లా పరిధిలోని సోషల్ మీడియాలో విస్తత ప్రచారం జరుగుతుంది. జనగామ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి సంబంధించిన విద్యాసంస్థల పట్ల హైడ్రా ఎలా వ్యవహరించనుందోనని ఆసక్తిగా జనగామలో విస్తతంగా చర్చ జరుగుతుంది.

బాంసెఫ్ 11వ రాష్ట్ర రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జనగామ
వచ్చే నెల సెప్టెంబర్ 1వ తేదీన సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో బాంసెఫ్ తెలంగాణ రాష్ట్ర 11వ సమావేశాలు నిర్వహిస్తున్నామని బాంసెఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య తెలిపారు. సోమవారం జనగామలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా సభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఈ మహసభలను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా బాంసెఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాన్యవర్ ఆర్‌ఓహోల్ హాజరు కానున్నారని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు ఒబిసి కుల గణన చేయక పోవడం రాజ్యాంగ విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఎన్నికల లో ప్రజలు కట్టడిచేసి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఓబిసిల కులాదారిత జన గణన చేయకపోవడం వలన ఓబీసీ వర్గాల ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులను, అధికారాలను అడ్డుకుంటూ ఉల్లంఘించడమేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలను మానుకొని ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందిరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)లను నిషేధించి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలని, జనాభా లెక్కలతో పాటు బిసి జనగణన, ప్రవేటికరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ను రూపొందిస్తామని చెన్నయ్య తెలిపారు.
ఈ రాష్ట్ర సమావేశాలను బహుజన మూల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యద్శి పి.శంకర్ మాట్లడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై లాకప్ హింస పెరిగిపోతున్నా యన్నారు. లాకప్ హింసకు పాల్పడుతున్న పోలీసులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సాధిక్ ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది సాధిక్ అలీ, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. అవిలయ్య, నాయకులు పి.జితేందర్, జే.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు







నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
మండల కేంద్రంలో అంగన్ వాడీ కేంద్రం 6లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్ మునిగెల రాణి ఆధ్వర్యంలో చిన్నారులతో ఆటలు ఆడించారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికల తల్లిదండ్రులు అంగన్ వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గోనెల లింగయ్య శేఖర్, వెంకటేష్, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.
పాలకుర్తి : కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కష్ణుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఇంట చిన్నారులను కృష్ణుని వేషధారణలో దుస్తులు ధరించారు. ప్రతి ఒక్కరూ కృష్ణుని వేషధారణతో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కిసాన్‌కార్డు రుణాలపై వడ్డీ రాయితీ



ఈ ఆర్థిక సంవత్సరానికి పొడిగించిన కేంద్రం

నవతెలంగాణ-జనగామ
కేంద్రం కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసీసీ) తీసు కున్న రైతులకు 2024-25 సంవ త్సరానికి కూడా వడ్డీరాయి తీ కొనసాగి స్తున్నట్లు ప్రకటిం చింది. రుణాలతో పాటు పశుసంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాల్లోని వారికి రూ.3 లక్షల్లోపు స్వల్పకాలిక రుణాలను తీసుకుని గడువులోగా చెల్లిస్తే 3 శాతం వడ్డీరాయితీ వర్తిస్తుంది.

జారీలో వెనుకంజ
జిల్లాలో రైతులు, పాడి, చేపల పెంపకందా రులు 2.45 లక్షల మంది వరకుంటే కేవలం 18 వేలలోపు కార్డులను జారీచేయటం కేసీసీ వెనుకంజను వెల్లడిస్తోంది. అయితే వీరు రుణం తీసుకున్నపుడు బ్యాంకుల్లో కేసీసీ పత్రాలపై సంతకాలను చేసి తీసుకుంటున్నారు తప్పితే కార్డులను జారీ చేయటంలేదు. బ్యాంకులో పంటరుణం తీసుకున్నపుడు మంజూరుచేసిన మొత్తాన్ని రైతు సేవింగ్ ఖాతాకు జమచేస్తారు. ఇలా సేవింగ్ ఖాతాకు జమచేసిన మరుక్షణం నుంచి తిరిగి చెల్లించే వరకు వడ్డీ లెక్కిస్తారు. కానీ కిసాన్ క్రెడిట్ కార్డును తీసుకున్నపుడు ఈ ఖాతాలోనే పంట రుణం మొత్తం జమగా ఉంటుంది. రైతు కార్డు ద్వారా ఎంత మొత్తాన్ని తీసుకుంటే అంతే మొత్తానికి వడ్డీ పడుతుంది. ఒకేసారి కాకుండా దఫాలుగా తీసుకునేవారికి వడ్డీ తగ్గుతుంది. 19-69 ఏళ్ల వయసున్నవారు తగిన పత్రాలతో కార్డులను తీసుకోవచ్చు. ఇది వరకు ఏటీఎం కార్డు ఉంటే సదరు కార్డును కిసాన్ క్రెడిట్కార్డు ఖాతాకు లింక్ చేయించు కుంటే సాధారణ ఏటీఎంగా, కిసాన్ క్రెడిట్ కార్డుగానూ వినియోగించుకోవచ్చు. ఏటీఎంల నుంచి లేదా ఇతరత్రా కార్డుద్వారా లావాదేవీలు జరిపినపుడు రెండు ఖాతాలు కనిపిస్తాయి. ఏ ఖాతానుంచి డబ్బులను వాడాలనుకుంటే ఆ ఖాతాను క్లిక్ చేసినపుడు అందులోనుంచి డబ్బులు వినియోగమవుతాయి.

అందని పావలా వడ్డీ
కేసీసీ ద్వారా తీసుకున్న రుణాలకు 7 శాతం వడ్డీ ఉంటుంది. ఇందులో రూ. లక్షలోపు పంట రుణాలకు 3 శాతం రాయితీని కేంద్రం ఇస్తే 4 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. అంటే రూ. లక్షలోపు పంటరుణాలకు సున్నావడ్డీ, రూ. లక్ష నుంచి రూ.3 లక్షల్లోపు పంటరుణాలకు పావ లావడ్డీ ఉంటుంది. కానీ గతకొన్ని సంవత్సరా లుగా కేంద్రం రాయితీని సక్రమంగా ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 4 శాతం రాయితీని ఇవ్వక బ్యాంకర్లు రైతుల నుంచే వడ్డీని వసూలు చేస్తున్నాయి. జిల్లాలోని పీఎం కిసాన్ సమ్మాన్ పథకం లబ్ధిదారులకు కార్డులు ఇవ్వాల్సి ఉంది. కిసాన్ క్రెడిట్ కార్డులతో సంవత్సరం పొడవునా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేయవచ్చు.
పీవోఎస్ యంత్రాల ద్వారా పంట ఉత్పాదకాలకు కొన్నపుడు రాయి తీలు వర్తిస్తాయి. క్రెడిట్ కార్డు ద్వారా అద నంగా కేంద్రంనుంచి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు రుణాన్ని పొందవచ్చు. పావలావడ్డీ వర్తింపు, సురక్ష బీమా యోజన కూడా అమలు చేస్తారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొడకండ్ల
2001-02 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు తన తోటి స్నేహితురాలు మదిపెద్ది హైమావతి కుమార్తె ఆపరేషన్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం తోటి మిత్రుల సహకారంతో సేకరించిన రూ.10వేలు సోమవారం ఆ కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గుంటుగా శ్రీకాంత్ బొమ్మరైన కష్ణ చెరుకు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ లాంటిదే యుపిఎస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి 2025 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానంతో మేలు జరగదని, యుపిఎస్ విధానంలో సామాజిక భద్రత లేదని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. యుపిఎస్ గురించి ఆయన సోమవారం మాట్లాడుతూ ఉద్యోగి వేతనం నుండి 10 శాతం చెల్లించి రిటర్మెంట్ తర్వాత తను పొదుపు చేసుకున్న డబ్బులు తానే పెన్షన్ గా పొందే విధానం సరైనది కాదని, యుపిఎస్ విధానానికి సిపిఎస్ విధానానికి పెద్దగా మార్పులు లేవన్నారు. ఈ కొత్త పథకం యుపిఎస్ ప్రకారం కూడా పది సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగ చనిపోతే తన కుటుంబానికి 10 శాతం మాత్రమే పెన్షన్ గా చెల్లిస్తారని, కుటుంబ పెద్ద మరణించి రోడ్డున పడ్డ కుటుంబ 10 శాతం పెన్షన్ తో ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. యుపిఎస్ స్కీమ్ సీపీఎస్ కు మరో రూపమే తప్ప వేరేది కాదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ వంటిదేనని, ఇది పాత పెన్షన్ విధానానికి ఎంత మాత్రం ప్రత్యామ్నాయం కాజాలదన్నారు.
ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పది శాతం వేతనాన్ని యుపిఎస్ కాంట్రిబ్యూషన్‌గా సేకరించి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలలో పెట్టుబడులుగా పెట్టి, వచ్చిన లాభంతో పెన్షన్ ఇవ్వడానికి సిద్ధపడిందని, ఇది ఉద్యోగుల జీతం సొమ్ముతో వ్యాపారం చేయడం లాంటిదన్నారు. ఈ యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని అందరూ తిరస్కరించాలని, పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఓ పి ఎస్ అమలు చేసే వరకు టిపిటిఎఫ్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- **రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**



నవతెలంగాణ-లింగాలఘణపురం
వినాయక చవితి ని పురస్కరించుకొని గణేష్ మండపాల వద్ద వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణం లో నిర్వహించుకోవాలని వినాయక నిర్వాహకులు నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని అనుమతి తీసుకొని మండపలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సామరస్యంగా నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి ఆవంచనియా సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనగామ రూరల్ పరిధిలోని లింగాల గణపురం రఘునాథపల్లి . చిల్పూర్ మండలాల పరిధిలో గల ప్రజలు నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పత్తిపాక గ్రామం లోని పద్మశాలి పరపతి సంఘం సభ్యురాలు కందకట్ల సౌందర్య ఆరోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించింది. విషయం తెలుసుకున్న సంఘ స భ్యులు ఆమె భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కందగట్ల ప్రకాశం, ఉపాధ్యక్షులు కుసుమ రమేష్, మాజీ అధ్యక్షులు కందగట్ల ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, సూర్యనారాయణ, నవీన్, పరమాత్మ, హరికష్ణ, మహేష్, శ్రీనాథ్, రాజేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాస్టమి వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి
వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని స్థానిక బొడ్రాయి వద్ద యాదవ సంఘం అధ్యక్షులు సిలివేరు కుమార స్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వచ్చిన టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు వేద పండితులు కలకోట గోపాలాచార్యులు వేద మంత్రోశ్చర ణలతో డప్పు చప్పుల్ల మధ్య శ్రీ కృష్ణుడి విగ్రహానికిపూల మాల వేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టె వేడుకలకు వర్ధన్నపేట మున్సిపల్ పట్టణంలోని మహిళలు, యువకులు, పట్టణ ప్రజలు పట్టణ పుర ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. పలువురు చిన్నారులు శ్రీ కృష్ణుడు , రాధ, గోపిక వేషాధారణతో ఆకట్టుకున్నారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఏలెందర్ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, రెండవ ఎస్ఐ రాజు, కౌన్సిలర్స్ మంచాల రామ కృష్ణ యాదవ్ , సమ్మెట సుదీర్, తోటకూరి రాజమణి, యాదవ సంఘం నా యకులు బక్కతట్ల దూడాలు యాదవ్, గండు సమ్మయ్య యాదవ్,బక్కతట్ల రాజు యాదవ్, చందు సాయిలు యాదవ్, కందుగుల నర్సయ్య యాదవ్, సిలివేరు శ్రీధర్ యాదవ్,సీతాలే చంద్రశేఖర్ యాదవ్, బక్కతట్ల చిన్న లింగయ్య యాదవ్, మద్దెబోయిన సోమయ్య యాదవ్, సింగరబోయిన కృష్ణమూర్తి యాదవ్,రాజబోయిన చిన్న మల్లయ్య యాదవ్,రాజబోయిన ఎర్ర మల్లయ్య యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, పెద్దబోయిన కొమురయ్యయాదవ్,జక్కుల సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం ఆగస్టు 27, 2024
www.navatelangana.com

బానోతు మంగ్యాకు విప్లవ జోహార్లు..
నాయకుల నివాళి..



నవతెలంగాణ-బయ్యారం:
మండలంలోని కారుకొండ శివారు చర్లపల్లి తండాకు చెందిన బానోతు మంగ్యా అనారోగ్యంతో మృతి చెందాడని, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సభ్యుడిగా అనేక ఆటుపోట్లు, కష్టాలు ఎదురైన సమయంలో మంగ్యా పార్టీ వెనకాల ధృఢంగా నిలబడ్డాడని పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలపై దాడులు, నిర్బంధం కొనసాగుతున్న కాలంలో పార్టీ తరఫున ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా పోటీ చేసి నెల రోజుల పాటు పంచాయతీలో నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేశాడని పేర్కొన్నారు. చివరి వరకు పార్టీ వెనకాల నిలిచిన మంగ్యా మృత దేహం పై పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, కొదుమూరి నాగేశ్వరరావు, రవి తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.

నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ వార్తకు స్పందన
రాజీవ్ గాంధీ విగ్రహం చుట్టూ తొలగిన చెత్తాచెదారం..

నవతెలంగాణ -మరిపెడ
అధికారుల నిర్లక్ష్యంతో పెరిగిపోయిన చెత్తాచెదారం.. మున్సిపాలిటీలో కానరాని పచ్చదనం పరిశుభ్రత.. నవతెలంగాణలో వచ్చిన శీర్షికకు మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. ఆదివారం మహబూబాబాద్ క్రాస్ రోడ్‌లో ఉన్న భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం చుట్టూ ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. అంతేగాక డివైడర్ పై పెరిగిన గడ్డి ఇతర మొక్కలను తొలగించారు. 'నవతెలంగాణ' కథనంపై పలు ప్రాంతాలలో పారిశుధ్యాన్ని తొలగించి శుభ్రపరిచారు. 'నవ తెలంగాణ'లో వచ్చిన కథనంపై స్పందించిన అధికారులు పనులు ప్రారంభించడంతో పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
ఈనెల 30న ఎస్‌పీడీ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-బయ్యారం:
కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మి కుల సమస్యల పరిష్కారాని కై ఈ నెల 30వ తేదీన చలో హైదరాబాద్ ఎస్పిడి కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయ ప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకులంలో నాన్ టీచింగ్ కార్మికులతో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకే కేజీబీవీ సిబ్బంది మొత్తానికి ఉద్యోగ భద్రత కల్పించి జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ ప్రకటించిన వారికి రూ.500000 ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ గ్రావిటీని చట్టాల అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలానే కేజీబీవీ స్కూల్ అండ్ కాలేజీలలో విద్యార్థుల పెరుగుదలకు అనుగుణంగా వర్కర్స్‌ను, సిబ్బందిని పెంచాలని, వీక్లీ ఆఫ్ అమలు చేయాలని, సెకండ్ ఏఎన్ఎం పోస్ట్ ను భర్తీ చేయాలని, అలానే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 30 న చలో ఎస్‌పీడీ ఆఫీస్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కాంతమ్మ, ఈశ్వరి శారద, కనకమ్మ, సాయమ్మ, భద్రమ్మ బుజ్జి ప్రమీల, రజిని, దుర్గ సుభద్ర, సజన, రమ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుంచు శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యో గులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్) పేరుతో కొత్త పెన్షన్ విధానాన్ని ఏప్రిల్ 2025 నుంచి అమలు చేస్తామని ప్రకటించిందని, ఇది పాత పెన్షన్ విధానానికి ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదన్నారు. ఇలాంటి నూతన పెన్షన్ స్కీంలతో ఉద్యోగులను మరోసారి వంచించకుండా పాత పెన్షన్ విధానాన్ని యధాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహబూ బాబాద్ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బలాష్టి రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు వె. సాయిబాబు ప్రకటించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా గణపురం భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా సారెడ్డి రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.ప్రకాష్, బి శంకర్, పి.హరిణి, గునిగంటి శ్రీను, కార్యదర్శులుగా ఎండి రఫీక్, ఎం.కవిత, జి సరిరాం, సోమ రవి, బి.మంగీలాల్, జిల్లా కౌన్సిలర్స్ గా రాచకొండ ఉపేందర్, కె.వసంత, కోడూరి శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, జి.అనిత, ఎస్.సైదులురెడ్డి, బి.జబర్ లాల్, డి.నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు బి.రాజు, ఆర్.యాదగిరి, టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కలిసిన నూతన సీఐ ఎస్సైలు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని మర్యాదపూర్వకంగా తొర్రురు నూతన సీఐ కె.జగదీష్ , నూతన ఎస్సై ఉపేందర్‌లు కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలని, పోలీసులంటే ప్రజలకు మరింత నమ్మకం పెరగాలని, నేర రహిత ప్రాంతంగా తొర్రురు సర్కిల్‌ని తీర్చిదిద్దాలని ఆమె పోలీసు అధికారులకు సూచించారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ -ఇనుగుర్తి



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లకురుమలు బూర్లమాకు అందరిని ఆకట్టుకున్నది. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఉట్టికొట్టేందుకు యువత పోటీపడ్డారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బుల ముత్తయ్య, మాజీ సర్పంచ్ జయపాల్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, కొయ్యంటి యాకాంతం, చీర బోయిన యాకయ్య, నాయిని నరేష్, శశి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:
శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీకృష్ణ మందిరంలో తొర్రూరు ప్రబోధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అర్చకులు కాయితోజు గణేష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ స్థల దాత ఉడుత సంపత్, కమిటీ సభ్యులు బొమ్మరబోయిన సుధాకర్, దారం మధు, జమ్మల యాకన్న, అంజి రెడ్డి, ఉష తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:
మండలంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఉదయం నుంచే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. తల్లితండ్రులు తమ పిల్లలను చిన్ని కష్ణుడు, రాధా, గోపికల వేషధారణతో అలంకరించి మురిసిపోయారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజల సొమ్ము తుప్పు పాలు..!



తుప్పు పట్టి పోయిన చెత్త తరలించే ఆటోలు
ఎప్పుడు కొన్నారో రికార్డులు లేవు..
సుమారు రూ.20 లక్షల ప్రజాధనం వృధా..

నవతెలంగాణ-తొర్రూర్
ప్రజల సొమ్మే కదా ఎటు పోతే మాదేం పోతుంది... అన్న చందంగా మారింది తొర్రూరు మున్సిపాలిటీ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు.. రెండు సంవత్సరాల క్రితం సుమారు రూ.20 లక్షల వ్యయంతో చెత్త తరలించే ఆటోలను కొనుగోలు చేశారు. నేడు దీనికి సంబంధించిన ఎలాంటి రికార్డులు కార్యాలయాల్లో లేకపోవడం గమనార్హం. వాహనాలు చెడిపోయాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పడేశారు. అవి కాస్త తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయి. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డుల్లోని చెత్తను తొలగించడానికి అప్పటి అధికారులు సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఎనిమిది చెత్త తరలించే ఆటోలను కొనుగోలు చేసినట్లు సమాచారం.. కొంతకాలం వాడిన తర్వాత సాంకేతిక లోపం వచ్చింది. వాటిని సకాలంలో రిపేరు చేసి వాడుకలోకి తేవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లక్షల రూపాయలు నేడు ఎందుకు పనికిరాకుండా పోయాయి. ఇలా చెడిపోయిన వాహనాలను రిపేరు చేయించాలి లేదా సర్ ప్లస్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహించాలి. కాని ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురి కావడంతో అవి పనికి రాకుండా పోయాయి.

ట్రాక్టర్ల లీజు పైనే..చెత్త తరలింపు..!
మున్సిపాలిటీ కార్యాలయంలో చెత్తను తరలించడానికి ట్రాక్టర్లను లీజుకు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. కొత్త ట్రాక్టర్లను ఖరీదు చేయాల్సి ఉండగా అద్దె ట్రాక్టర్లతోనే నడిపించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సొంత వాహనాలు కొని, ప్రజాధనం వృధా కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

గత అధికారుల హయాంలో జరిగింది
పి.శాంతికుమార్, కమిషనర్ మున్సిపాలిటీ తొర్రూర్



గత అధికారుల హయాంలో ఏం జరిగిందో తెలియదు. నేను చార్జీ తీసుకునే రోజుకే అలా ఉన్నాయి. వాటికి సంబంధించిన వివరాలు లేవు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతాను. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు చేపడుతాం.

ప్రజా సమస్యలు పరిష్కరించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని ఎమ్మెల్సీ తెక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోతులు, కుక్కలు, దోమల వల్ల ప్రజలు నానా నరకయాతన అనుభవిస్తున్నరన్నారు. కోతుల వల్ల రైతుల పంటలకు రక్షణ లేకుండా పోయిందన్నారు ప్రజలు ఇండ్లకు సోలార్లు పెట్టుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నరన్నారు. కుక్కల వల్ల చిన్న పిల్లలు అడుకోవాలన్నా, పెద్దోళ్ళు బజార్‌లో తిరగాలన్న జంకుతున్నరన్నారు. ఇక దోమల బాధైతే మీకు చెప్పనక్కర్లేదు. ఆస్పత్రులు కిక్కిరిసిపోయాయన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని ఇదివరకే శాసనమండలి లో చెప్పానని చెపుకొచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ పునరుద్దరనే ఏకైక పరిష్కారం..



టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూర్
సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానం ప్రస్తుత సీపీఎస్ విధానానికి మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ స్పష్టం చేశాడు. టీఎస్ యూటీఎఫ్ తొర్రూరు మండల కమిటీ సమావేశం నాగమల్లయ్య అధ్యక్షతన సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీస్‌లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం పైగా ఐచ్ఛికమని పేర్కొనడంలోనే అసలు మోసం ఉందని, ఇవేవీ కాకుండా ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీస్‌ను బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చాయని, వాటిని అమలు చేసే సమయంలో కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ అనే మరో కొత్త విధానానికి తెరతీసి ఉద్యోగుల ఆశలకు, ఆకాంక్షలకు, సంక్షేమానికి గండి కొట్టిందని నిరసన తెలిపారు. సీపీఎస్ విధానం ప్రవేశపెట్టినపుడు కూడా సీపీఎస్ ఎంతో అద్భుతమైనదని ప్రచారం చేశారని కాని దాని అసలు స్వరూపం తెలిసాక దేశవ్యాప్త ఆందోళనలు ఉధృతం కావడంతో రాజకీయ లబ్దికోసం ఉద్యోగుల సంక్షేమాన్ని మరోసారి ఫణంగా పెడుతున్నారని ఇలాంటి విధానాలకు మూలమైన పిఎఫ్ఆర్డీయే చట్టం రద్దు అయ్యేవరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి భిక్షపతి, మండల ప్రధానకార్యదర్శి ఎండి రఫీ,నాయకులు బందు నారాయణ , యాకూబ్, రాయలు, యాకయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యుడికి మాతృవియోగం
సాయమ్మకు నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-గార్ల:



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఇమ్మడి గోవింద్‌కు మాతృ వియోగం జరిగింది. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు ఇమ్మడి సాయమ్మ (65)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఇమ్మడి సాయమ్మ మతదేహం పై సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఎర్రజెండాను కప్పి, పూల మాల లతో ఘనంగా నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. నివాళలర్పించిన వారిలో జిల్లా నాయకులు భూక్య హరి నాయక్, డోర్నకల్ మండల కార్యదర్శి బొమ్మన అశోక్, దాసరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, బి.ఉపేందర్, రెడ్డి, సిహెచ్.ఎల్లయ్య, గోపాలపురం శాఖ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బోల్లం అశోక్, ఐద్వా నాయకురాలు అలావాల సత్యవతి, టి.రమా, ఎం.నాగమణి, సిహెచ్.మౌనిక, వివిధ పార్టీల నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, ఐ.వెంకటరెడ్డి, జె.వెంకన్న తదితరులు ఉన్నారు.

మున్సిపల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా విజయ్‌కుమార్ నియామకం

నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు అర్బన్ మున్సిపల్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా చెన్నోజు విజయ్ కుమార్‌ను తొర్రూరు అర్బన్ అధ్యక్షులు కలిసే రవిబాబు సోమవారం నియమించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు అలిసేరి రవిబాబు, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలువుల శంకర్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్, తొర్రుర్ రూరల్ అధ్యక్షులు కస్తూరి పులేందర్, తొర్రుర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి
టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోతు హరి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయ ఉద్యోగులకు న్యాయం జరగాలంటే పాత పెన్షన్ పునరుద్ధరణ ఏకైక పరిష్కారమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బానోతు హరినాయక్ అన్నారు. సోమవారం స్థానిక గర్ల్స్ హైస్కూల్లో టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు జి.సంజీవ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోత్ హరినాయక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి మండలి ఉద్యోగుల కోసం తీసుకున్న నిర్ణయాన్ని తాము ఒప్పుకోమని, దేశంలో సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పెన్షన్ విధానాన్ని మసి పూసి మారేడు కాయ చేయడమేనని దాన్ని అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు, ఒక రూపాయి చందా చెల్లించకుండానే సర్వీస్‌ను బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే పరిష్కారమని సూచించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను అనుసరించే విధానం నుంచి వైదొలగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కోటూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యదర్శులు మైసయ్య, జె.ప్రసాద్, వీరస్వామిలు పాల్గొన్నారు.

మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయ నియామకం

నవతెలంగాణ-తొర్రూరు
తొర్రుర్ అర్బన్ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా దుకుంట్ల విజయను తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసిరి రవిబాబు సోమవారం నియమించారు. ఈసందర్భంగా విజయ మాట్లాడుతూ అర్బన్ మున్సిపల్ మహిళా మోర్చా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈఅవకాశం కల్పించిన తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబు, నియమానికి సంహకరించిన మానుకోట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తొర్రుర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలువుల శంకర్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్, తొర్రూర్ రూరల్ అధ్యక్షులు కస్తూరి పులేందర్, తొర్రుర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



కేజీబీవీ హాస్టళ్లలో మెస్ బిల్లులు పెంచాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

నవతెలంగాణ-మరిపెడ
తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలో వివిధ హాస్టళ్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, హాస్టల్, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పిల్లలకు ఓ పూట భోజనం అందుతున్నదని, వారికి కొంతమేర పౌష్టికాహారం అందుతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకానికి ఇచ్చే నిధులను ఏటా తగ్గిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, విద్యార్థులు జీవించే హక్కును హరిస్తున్నదని ఆరోపించారు. ఔట్‌సోర్సింగ్‌లో కొనసాగుతున్న టీచర్లను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మానస, ప్రవళిక, సుష్మ, రవళి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ విడుదల చేసిన తాగునీటిలో చేప పిల్లలు
అపరిశుభ్రత నీటితో ప్రజలకు టైఫాయిడ్, వాంతులు, విరోచనాలు
టీఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు బంధు విజయ


నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న మిషన్ భగీరథ మంచినీటిలో చేప పిల్లలు, ఇతర వ్యర్థాలు, క్రిములు వస్తున్నాయని స్థానిక టీఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు బంధు విజయ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా రోజు అందిస్తున్న తాగునీటిలో సోమవారం 7వ వార్డులో తాగునీరు వస్తున్న సందర్భంగా మంచినీటి కుళాయిలవద్ద నీటిని మహిళలు పట్టుకుంటుండగా చేప పిల్లలు, చెత్తాచెదారంతో కూడిన నీళ్ళు రావడం జరిగిందన్నారు. వాటిని చూసిన మహిళలు ఈనీటిని తాగితే అనారోగ్యాలకు గురవుతామని, నీటిని పట్టుకోకుండా వదిలేశారని ఆమె ఆరోపించారు. మున్సిపాలిటీ నుంచి ఇలాంటి చెత్త చెదారం, చేప పిల్లలు రావడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఈ నీరు తాగిన వారు అనారోగ్య పాలవుతారన్నారు. మున్సిపల్ పట్టణంలో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరచకుండా, వాటిలో బ్లీచింగ్ పౌడర్ వేయకుండా, ప్రజలకు నీళ్లు అందిస్తున్నారని అని ఆమె ఆరోపించారు. అసలు నీళ్లు మిషన్ భగీరథ నీళ్లా లేక బావుల నుండి వచ్చే నీళ్లా అని, వాటిని నేరుగా ప్రజలకు చేరవేస్తున్నారా? లేకపోతే ట్యాంకు అదే రీతిగా పంపి, వాటిని శుభ్రపరచకుండా యధావిధిగా ప్రజలకు అందిస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఇటీవల తొర్రూర్ పట్టణంలో డెంగ్యూతో ఇద్దరు చనిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, జ్వరాలు తదితర జబ్బులకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. దీనికి తోడు మున్సిపల్ పట్టణంలో అపరిశుభ్రమైన తాగునీరు అందిస్తున్నారని, వాటిని తాగిన వారు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. కలుషితమైన నీరు తాగడం వల్ల వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్, హెపటైటిస్ బి తదితర జబ్బులకు దారితీస్తాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ పట్టణ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని, పగిలిపోయిన పైపులను సరిచేసి, మురికి నీరు వాటర్ పైపులలోకి రాకుండా చర్యలు తీసుకొని, వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి, స్వచ్ఛమైన నీరును ప్రజలకు అందించాలని ఆమె కోరారు.

జ్వర పరీక్షల వివరాలు పంపించాలి

నవతెలంగాణ- మహబూబాబాద్



ప్రభుత్వ ఆస్పత్రిలో జ్వర బాధితులకు నిర్వహిస్తున్న పరీక్షలను ప్రతిరోజు నమోదు చేసుకొని పేరు, గ్రామం, ఇంటి నెంబర్, పూర్తి చిరునామా,సెల్ నెంబర్ వివరాలను నమోదు చేసుకొని ప్రతిరోజు ఎంతమందికి పరీక్షించామనేది జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయానికి తెలియచేయాలని సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా ఆస్పత్రిలో ఆయన తనిఖీలు నిర్వహించారు. అలాగే పరీక్షల అనంతరం డెంగ్యూ మలేరియా పాజిటివ్ అని నిర్ధారణ అయినచో చికిత్స అందించబడును. అలాగే ఆ గ్రామంలో తిమోపాస్, బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ఎవరైతే డెలివరీకి దగ్గరలో ఉంటారో వారిని అడ్మిట్ చేయించి నార్మల్ డెలివరీ చేయించాలని కోరారు. ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీలత, శైలజ ఆశాలు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో కృష్ణకు ఘన నివాళులు



నవతెలంగాణ-బయ్యారం:
మండల కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన సీఐటీయూ సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ మొగిలిచెర్ల కృష్ణ(56) సోమవారం మరణించారు. సీఐటీయూ ట్రాక్టర్ డ్రైవర్స్ మండల కమిటీ ఆధ్వర్యంలో వారి ఆత్మకు, వారి కుటుంబ సభ్యులకు శాంతి చేకూర్చాలని పూలమాల ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, నరసింహ, రాజేష్, దాస్య సూరి, సరి, రూపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని మంగపతి కాలనీలో చిన్నారులు సోమవారం శ్రీ కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని ఉట్టి కొట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుక సందర్భంగా ఆ ప్రాంత కుటుంబాలలో సందడి నెలకొన్నది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం ఆగస్టు 27, 2024
www.navatelangana.com

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డీఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ అన్నారు.వరంగల్ పట్టణంలోని పైడిపల్లి లో డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తిని పరామర్శించి డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ తగు చికిత్సలు అందించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వలన అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి గ్రామంలో తండలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలోని డిప్యూటీ డిఎంహెచ్వోలు ప్రోగ్రాం అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి గ్రామ ములో పరిసరాల పరిశుభ్రత చేయిస్తు, క్యాంపుల ను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురి కావద్దని ప్రజలను కోరారు. ఏమైనా అనా రోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మునిసిపాలిటీ సిబ్బందిచే పరిసరాల పరిశుభ్రత చేయించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తో ఇంటింటి సర్వే చేయించి జ్వరగ్రస్తులకు తగిన చికిత్సలు అంది స్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనతో లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి దోహదం



గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరీష్‌లతో కలిసి గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును సందర్శించారు. గవర్నర్ బసచేసే అతిథి గృహంతో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించే స్థలాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామప్ప రామప్ప దేవాలయం, హరిత కాటేజిలు, బండ్ సుందరీకరణ ఏర్పాట్ల పనులను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్ నూతనంగా నియామకమైన అనంతరం మొదటి పర్యటన ములుగు జిల్లాకు రావడం చాలా సంతోషకరమని మంత్రి తెలిపారు. మొదటిసారిగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని , మొదటగా జిల్లాకు చేరుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కొద్ది సమయం విశ్రాంతి తీసుకుంటారని అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా లోని పలు సమస్యలపై అభివృద్ధి పనులపై సమావేశంలో పాల్గొంటారని , సమావేశం ముగిసిన అనంతరం ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శిస్తారని , అనంతరం భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లోని కోటగుల్లను సైతం సందర్శిస్తారని తెలిపారు. అక్కడి నుంచి గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని లక్నవరం సరస్సును సందర్శించి రాత్రి లక్నవరం సరస్సు ఐలాండ్ లో బస చేస్తారని తెలిపారు.

తెలంగాణలో ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలి



- బీజేపీ బలపడడం ప్రమాదకరం

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్

కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి

నవతెలంగాణ కాశిబుగ్గ

తెలంగాణలో ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపు నిచ్చారు. సోమవారం దేశాయిపేటలోని కమ్యూనిటీ హాల్‌లో లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు రొయ్యల రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మూర్తి మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ బలాన్ని పెంచుకోవడం తెలంగాణ ప్రగతికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తప్పిదాలు, కమ్యూనిస్టుల బలహీనతే బీజేపీ ఎదుగుదలకు ఒక కారణమన్నారు. బీజేపీని ఎదుర్కొనేందుకు విప్లవ కమ్యూనిస్టులు ప్రజాతంత్ర ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలం అయితే దాని స్థానంలో బీజేపీ వచ్చే అవకాశం ఉందని అలాంటి అవకాశాన్ని కల్పించవద్దని సూచించారు. హైడ్రాకు చట్టబద్దత కల్పించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలని దాని ద్వారా పర్యావరణాన్ని సహజ వనరులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర నాయకులు మారపల్లి మల్లేష్, రజిత, వీరు నాయక్, కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీలోకి నూతన సభ్యులు

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీలోకి నూతనంగా మరో ఇద్దరికి చోటు కల్పించారు. లిబరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరితో పాటు గుమ్మడిరాజుల సాంబయ్యలను రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నారు.

పాలకుల అండతోనే భూకబ్జాలు



బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు పాలకుల అండతో కబ్జాలకు గురవుతున్నాయని, పోరాటాల ద్వారా ఆభూములను పేదలు సాధించు కోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నర్రా ప్రతాప్ అధ్యక్షతన బీఎల్ఎఫ్ వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించగా సూర్య ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లా డుతూ నాడు నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూమి భుక్తి విముక్తి కోసం పోరాడి భూములను సాధించుకుంటే నేడు స్వరాష్ట్ర పాలనలో భూమి కోసం పోరాడవలసిన దుస్థితి నెలకడడం సిగ్గుచేటు అన్నారు. దళితులు గిరిజనులు బీసీలు, మైనారిటీలు అధిక శాతం భూమిలేని నిరుపేదలుగా శ్రమజీవులుగా కనీస సౌకర్యాలు అందక జీవిస్తున్నారని అందుకు ప్రధాన కారణం అగ్రవర్ణ కుల పాలకుల విధానాలే అని అధికార మార్పిడి జరిగిన దోపిడీ విధానాలు మాత్రం మారడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంసీపీ రాష్ట్ర కార్యదర్శి నాదగోని రవి, పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లపు ఉపేందర్‌రెడ్డి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి వరంగల్, హనుమకొండ, ములుగు జిల్లాల కార్యదర్శులు పెద్దార రమేష్, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, గుండెబోయిన చంద్రయ్య బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్, వంగాల రాగసుధ, నీల రవీందర్, కుసుంబ బాబురావు, కనకం సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండలో ఘనంగా శ్రీ కష్ణాష్టమి వేడుకలు

అలరించిన చిన్నారుల వేషధారణలు

గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో

అలరించిన విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఊరూరా ఘనంగా నిర్వహించారు. నెక్కొండలోని గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ అనంతల మురళీధర్, ప్రిన్సిపాల్ అనంతుల కల్పన పాల్గొని మాట్లాడారు. చిన్నారుల కృష్ణుడు గోపికల వేషంలో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విష్ణువు దశావతాల్లో ఒకటైన కృష్ణుడి అవతారంలో కృష్ణుడు మానవాళికి సంబంధించిన ఎన్నో మంచి బోధనలు గీతా ద్వారా అర్జునునికి బోధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని జమాల్‌పురం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రజా పాలన కొనసాగిస్తుందని చెప్పారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్‌రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ, సోమారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, బండి సాయిలు, బాల మల్లేశం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్‌కు సన్మానం

నవతెలంగాణ కాశిబుగ్గ

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా అవార్డు అందుకున్న మెరుగు ప్రతాప్ ను సోమవారం 1995 - 96 బ్యాచ్ కు చెందిన తన చిన్ననాటి స్నేహి తులు కాశిబుగ్గ తిలక్ రోడ్డులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ వరుసగా నాలుగు పర్యాయాలు రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా తమ మిత్రుడు మెరుగు ప్రతాప్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రతాప్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం 1995-96 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రతాప్ కు పూలదండలు వేసి, మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చిలువేరు హరి ప్రసాద్, క్యాతం రవీందర్, గోరంటాల స్వరూప, లత, ధర్మాజీ రవికుమార్, విజయ్, రఫిక్, గణేష్, శ్యామ్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.



సీఐకి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలో వర్ధన్న పేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కొమ్మూరి శ్రీనివాస్‌రావును సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య తదితర కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య శాంతి భద్రతల పరిరక్షణలో, అసాంఘిక కార్యకలాపాలపై మట్కా,గుట్కా, పేకాట శిబిరాల పై దృష్టి సారించాలని సిఐ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్‌గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు నాంపల్లి రవీందర్, మహిళా మండల నాయకురాలు తీగల సునీతగౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లాస్వామి పాల్గొన్నారు.

బిజినెస్

శేఖర్ శర్మ ఐపిఒ నిబంధనల ఉల్లంఘన...!

- పేటియం షేర్లలో కుదుపు



ముంబయి : పేటియం ప్రమోటర్, సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు ఉల్లంఘించారని మార్కెట్ రెగ్యూలేటర్ సెబీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. శేఖర్ శర్మతో పాటు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు అందినట్లు మనీకంట్రోల్ ఓ కథనం వెల్లడించింది. దీంతో సోమవారం పేటియం షేర్లు ఓ కుదుపునకు గురైయ్యాయి. ఓ దశలో ఆ సంస్థ షేర్లు 8.8 శాతం పతనమై రూ.505.25కు దిగజారగా.. అనంతరం కొంత కోలుకుని తుదకు 4.48 శాతం నష్టంతో రూ.530 వద్ద ముగిసింది.

మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ 2021 నవంబర్‌లో ఐపిఒకు వచ్చినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదు. సెబీకి ఐపిఒ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ ఆ సంస్థ ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్‌గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటియం వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసులు జారీ చేసింది. ఐపిఒలో విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపిఒ తర్వాత ఉద్యోగి స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్ఛేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది. 2021లో ఐపిఒకు వెళ్లడానికి ముందే పేటియం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ విఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్‌కు బదిలీ చేశారు. అనంతరం ఆయన వాటా 9.6 శాతానికి తగ్గింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటియం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్‌గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తోంది.

2021లో పేటియం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఆ తర్వాత ఎప్పుడు కూడా ఆ స్థాయికి చేరలేదు. మదుపర్లకు భారీ నష్టాలను మిగిలిచ్చింది. పేటియం తన విలువను పెంచి చూపిందనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు నిబంధనలు ఉల్లంఘించి సరైన డాక్యూమెంట్లు లేకపోయిన వేలాది ఖాతాలు జారీ చేయడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఇటీవల చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ సంస్థ షేరు ధర రూ.310 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇటీవలే కోలుకుంటున్న పేటియంపై మళ్లీ సెబీ పిడుగు పడింది. సెబీ నోటీసులపై పేటియం స్పందిస్తూ.. ఇదేం కొత్త విషయం కాదని పేర్కొంది. మార్చి 31, జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లోనూ స్టాక్ ఆప్షన్ వివరాలు వెల్లడించామని పేర్కొంది. సెబీకి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన ఏ,డీ,ఈ విటమిన్లు ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది.

ఇక రుణాలు తీసుకోవడం సులభం



న్యూఢిల్లీ : రుణాలు తీసుకోవడాన్ని మరింత సులభతరం చేయనున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఇందుకోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను తీసుకురానున్నట్లు పేర్కొంది. గతేడాదే ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరుతో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సోమవారం బెంగళూరులో శక్తికాంత ఓ సమావేశంలో మాట్లాడుతూ.. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో అదే తరహాలో రుణ వితరణలో యుఎల్ఐ కూడా దూసుకుపోనుందన్నారు. భూ రికార్డులు సహా ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పని చేస్తుందన్నారు. దీంతో రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఖాతాదారుడి సమగ్ర ఆర్థిక వివరాలను ఆర్‌బిఐ సేకరించనుందని తెలుస్తోంది.

అందుబాటు ధరలో సామ్సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

నవతెలంగాణ-హైదరాబాద్: సామ్సంగ్ గెలాక్సీ ఏ55 5 జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్ ఫోన్లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్లతో ఇవి అందుబాటులో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. పరిమిత వ్యవధి ఆఫర్ కింద గెలాక్సీ ఏ55 రూ.33999తో ప్రారంభం వివరాలు కానుండగా, ఏ35 రూ.25999 ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్ గ్రేడ్లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్ను కలిగి ఉన్నట్లు సంస్థ తెలిపింది. అదేవిధంగా వివిధ బ్యాంకుల క్రెడిట్కార్డులపై వరుసగా గెలాక్సీ ఏ55పై రూ.6000, ఏ35పై 5000 క్యాష్బ్యాక్ అవకాశంతో పాటు, ఆరునెలల వరకు ఈఎంఐ సదుపాయాన్ని అందుబాటులో ఉంచింది. అదే విధంగా గరిష్ఠంగా ఏ55పై రూ.6000, ఏ35 రూ.5000 వరకు అప్ గ్రేడ్ బోనస్ కూడా పొందే అవకాశం ఉంది. అయితే క్యాష్బ్యాక్ లేదా అప్ గ్రేడ్ బోనస్లలో ఒక్కదానిని మాత్రమే పొందవచ్చు.

ఫోన్‌పేలో UPIపై క్రెడిట్ లైన్ సౌకర్యం

నవతెలంగాణ-హైదరాబాద్: ఫోన్‌పే కస్టమర్ల సౌలభ్యం కోసం మరో అడుగు ముందుకేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లో UPI పేమెంట్లకు క్రెడిట్ లైన్‌ను ఎనేబుల్ చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ రోజు ప్రకటించింది. తమ బ్యాంక్‌ల నుండి క్రెడిట్ లైన్లు పొందే యూజర్లు ఇకపై వీటిని ఫోన్‌పేలో UPIకి లింక్ చేయవచ్చు. దీంతో మర్చంట్లకు ఎప్పటికప్పుడు సజావుగా పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది. ఈ ఫీచర్ వల్ల లక్షలాది మర్చంట్ల వద్ద కస్టమర్లు తాము చేసే కొనుగోళ్లకు సౌకర్యవంతంగా పేమెంట్లు చేయగలరు. అంతేగాక స్వల్పకాలిక క్రెడిట్ సౌలభ్యాన్ని వినియోగించుకుని, వాళ్ల నెలవారీ ఖర్చులను మెరుగ్గా మేనేజ్ చేసుకోగలుగుతారు. అందుకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ యూపీఐ పరిధిని విస్తరించింది.

నెట్‌వర్క్ మెరుగుదలకు విఐ పెట్టుబడులు

నవతెలంగాణ : తెలంగాణలోని తమ వినియోగదారులకు డేటా స్పీడ్, కవరేజీను పెంచే దిశగా నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై భారీగా పెట్టుబడులు పెడుతున్నట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. రాష్ట్రంలోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 4,000 పైచిలుకు సైట్లలో ఎల్‌టిఇ 2500 ఎంహెచ్‌జడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జడ్ నుంచి 20 ఎంహెచ్‌జడ్‌కు అప్‌గ్రేడ్ చేసినట్లు విఐ తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ ఆనంద్ డానీ తెలిపారు.

రన్ ఆఫ్ కచ్ లో తన నైపుణ్యం నిరూపించిన ద ఇంటిలిజెంట్ సీయూవీ, ఎంజి విండ్సర్

నవతెలంగాణ-హైదరాబాద్: జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం- ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (CUV) గుజరాత్ లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్ లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారతదేశపు మొదటి CUV-ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించింది మరియు ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44oCకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించింది.

శిఖం భూములపై 'రియల్' కన్ను

బఫర్‌జోన్‌లో బంగ్లాలు..

- కేసరి సముద్రంలో నిర్మించిన 33 ఇండ్ల గుర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 64 ఆక్రమణలు
- కోర్టు ఆదేశాలు బేఖాతర్
- హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు డిమాండ్స్

శిఖం భూములపై కన్నేసిన రియల్ మాఫియా చేయని ఆగడాలంటూ లేవు. ముందుగా కొంత స్థలం కొనుగోలు చేశాక.. క్రమంగా మొత్తం కుంట/చెరువునే మాయం చేస్తున్నారు. మొదట బఫర్‌జోన్ సమీపంలో 500 గజాల జాగాను కొనుగోలు చేస్తారు.. ఆ తర్వాత చెరువులో నీరు నిల్వకుండా తూమును రాత్రిపూట మరోకంట పడకుండా జేసీబీలతో ధ్వంసం చేస్తారు.. చెరువులో నీరు నిల్వకుండా చేసి శిఖం భూమి మొత్తాన్ని ప్లాట్లుగా మార్చుతారు.. మొదట కొనుగోలు చేసిన సర్వే నంబరుకు బై నంబరు వేసి భూములను అమ్మేసి సొమ్ము చేసుకుంటారు. ఇలా చేసిన ప్లాట్ల నిర్మించినవే నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం బఫర్‌జోన్‌లో 33 ఇండ్లు. మహబూబ్‌నగర్ పెద్ద చెరువుల కబ్జా చేసి 64, వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో 50 ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు, బంగ్లాలు, ఆవాసాలు, బేకరీలు, పాఠశాలలు నిర్మించారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్న కూల్చివేతల మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాల శిఖం భూములు అన్యాక్రాంతం నుంచి బయటపడతాయని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిమాండ్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ చెరువు శిఖం 2800 ఎకరాలు ఉంటుంది. స్థిరీకరించని ఆయకట్టు 5వేల ఎకరాలు. సుమారు 3వేల మంది రైతులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. తాడూరు, మల్కాపూర్, ఎండబెట్ల, పుల్జాల, తాళ్లపల్లి, నడిగడ్డ, కార్వంగ, జమిస్తాపూర్, గగ్గలపల్లి గ్రామాల్లో ఈ సాగు భూములున్నాయి. చెరువు స్థలం ఆక్రమణకు గురవడం వల్ల నీరు నిల్వ ఉండటం లేదు. దాంతో ఆయకట్టు సాగుకు నీరందడం లేదు. కేసరి సముద్రంలో శిఖం భూముల్లో 33 ఆవాసాలు నిర్మించుకున్నట్లు అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇందులో ప్రధానంగా ఎండబెట్ల గ్రామ సమీపాన బఫర్‌జోన్‌లో విల్లాను నిర్మించారు.. దీనికి రూ.50 కోట్లకు పైగానే ఖర్చు చేశారు. ఇక్కడ స్విమింగ్‌పూల్, పార్కింగ్‌తో పాటు రహస్య కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. వర్షాకాలంలో విల్లా చుట్టూ నీరు చేరుతుంది. అయితే, నీరు విల్లా సమీపానికి రాకుండా ఇనుప రాడ్లతో చుట్టూ సిమెంటు ప్రహరీ నిర్మించుకున్నారు. వరద ఎంత వచ్చినా.. ఇంటి వరకు చేరకుండా మట్టిపోశారు. దాంతోపాటు అలుగు తగ్గిస్తే శాశ్వతంగా నీటి సమస్య ఉండదని రాత్రిపూట జేసీబీలతో ఉయ్యాలవాడ దగ్గర ఉన్న అలుగును ధ్వంసం చేశారు. ఇలా ఎకరాల కొద్దీ శిఖం భూములను ఆక్రమించుకోవడం వల్ల చెరువులో నీరు నిల్వకుండా బయటికి పారి డిండిలో కలుస్తోంది. కేసరి సముద్రంలోని నిర్మాణాలపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను మొత్తం కూల్చాలని ట్రిబ్యునల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే, నిర్మాణాల కూల్చివేతను ఆపడానికి కొందరు రియల్ వ్యాపారులు సామాన్య ప్రజానీకం చేత హైకోర్టులో కేసు వేయించారు. ఆక్రమణల వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి.

మహబూబ్‌నగర్ పెద్దచెరువు 96 ఎకరాల శిఖం ఉండగా.. ఇప్పుడు 50 ఎకరాలకు కుంచించుకపోయింది. నీరు బయటకు వెళ్లే కాల్వలు, అలుగులు పారే తూములు కబ్జాకు గురయ్యాయి. ఈ కారణంగా భారీ వర్షాలు వస్తే పట్టణానికి మునక తప్పదు. నెక్లెస్ పేరుతో మరో కట్ట నిర్మాణం చేయడంతో చెరువు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు హడావుడి చేసి నివేదికల పేరిట కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు 67లో ఉన్న చెరువు నేడు క్రమంగా కనుమరుగు అవుతోంది. చెరువు నుంచి వరద వచ్చి సమీపంలోని ఇండ్లను ముంచెత్తుతోంది. బఫర్‌జోన్‌లో 64 అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు అధికారులు నివేదికలు ఇచ్చినా.. మున్సిపల్ అధికారులు కూల్చేయాలంటున్నా.. పైఅధికారుల నుంచి స్పందన రావడం లేదన్న విమర్శలున్నాయి. కొందరు పెద్ద రియల్ మాఫియాకు చెందిన వారు బడానాయకుల చుట్టూ తిరుగుతూ నిర్మాణాలను కాపాడుకుంటున్నారు. ఇటీవల సుందరీకరణ పేరుతో ఆక్రమణలు సక్రమం చేసుకుంటున్నారు. ఇప్పటికీ కొందరు మట్టి, ఇసుక, సిమెంటుతో పాటు ఇండ్లను కూల్చిన మన్ను తెచ్చి చెరువులో పోసి ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ఇదంతా చూస్తూ అధికారులు నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను కాపాడాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

ఆక్రమణదారులను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ పెద్దచెరువు నామ రూపాలు లేకుండా పోయింది. పెద్దచెరువును ట్యాంకుబండ్ చేయడం మంచిదే అయినా.. ఆక్రమణలపై దృష్టి పెట్టలేదు. ఒకవైపు సుందరీకరణ పనులు జరుగుతుండగానే.. మరో వైపు ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలి. ముఖ్యంగా రియల్ మాఫియా అక్రమాలను కట్టడి చేయడం ద్వారానే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టవచ్చు.

ఎ. రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై
రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ రిహ్, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్దేశించిన అన్ని లక్ష్యాలను చేధించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

కాలుష్యపు కోరల్లో నగరాలు

- 2030 నాటికి 76 భారతీయ నగరాల్లో భారీగా వాయు కాలుష్యం..
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ అధ్యయనం

న్యూయార్క్ : దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నరేండ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్‌ఓ2, ఎన్‌ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు.

పేదలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దు

నవతెలంగాణ - హైదరాబాద్

వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌లో బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో కట్టిన ఇండ్లను ఖాళీ చేయించరాదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది. చట్ట ప్రకారం ఆ స్థలాల విషయంలో నిర్ణయం తీసుకునే వరకు పేదలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 2007-2023 మధ్యకాలంలో పేదలకు పట్టాలు ఇస్తే అందులో ఇండ్లు కట్టుకున్నారనీ, ఇప్పుడు అవి చెరువుల శిఖం భూమిలో ఉన్నాయనో, బఫర్ జోన్‌లో ఉన్నాయనో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయనో చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. ఒకరు పట్టాలు ఇవ్వడం, మరొక శాఖ కూల్చివేస్తామనడం సముచితంగా లేదన్నారు. బీపీఎల్ పథకం కింద రెవెన్యూ అధికారులు 2007-2023 మధ్య కాలంలో పేదలకు 30 నుంచి 60 గజాల జాగాలకు పట్టాలిచ్చారని పిటిషనర్ల తరపున వాదన వినిపించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ అంశాలపై సర్వే కూడా లేకుండా తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

ఇదే తరహాలో వరంగల్ కార్పొరేషన్‌లోని చిన్నవాడపల్లి నిర్మాణాలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పెద్ద సంఖ్యలో దాఖలైన పిటిషన్లను మరో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయంటూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జులై 25న ఇచ్చిన నోటీసులను పలువురు సవాలు చేశారు. పిటిషనర్లు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారనీ, ఇప్పుడు అధికారులు వచ్చి ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం అన్యాయమని పిటిషనర్ల వాదన. వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తి, పేదల గుడిసెలను కూల్చరాదని వరంగల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు. చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం పరిధిలో పిటిషనర్లు ఉన్నారని భావిస్తే వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాళ్ల వాదనలు వినాలనీ, ఆపై చర్యలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని కార్పొరేషన్‌కు ఆదేశించారు. విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గవర్నర్ కోటగుళ్ల పర్యటన సందర్భంగా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో సుమారు 150మంది సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఇతర వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని గవర్నర్ పర్యటన ప్రొటోకాల్ ప్రకారం కొనసాగుతుందని గర్భాలయంలోకి ఎవరికీ అనుమతి ఉండదని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్లలో పారిశుధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఏపీవో రాజు, టీఏలు నవ్య, రాజశ్రీ శ్రావణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఆలయంలోకి రానివ్వని బీసీ కులస్తులు



నవతెలంగాణ-మర్కుక్

- శివారు వెంకటాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి..
- గ్రామాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ
- తమకు న్యాయం చేయాలని పోలీసులతో బాధితుల మొర

కాలం మారుతోంది.. అభివృద్ధిలో దేశం ముందుకు సాగుతోంది.. అయినా దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కొన్ని చోట్ల దళితుల ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటున్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తూ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దుర్గమ్మకు, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారు. వారిని ఆలయంలోకి వెళ్లనివ్వ కుండా బీసీ కులస్తులు అడ్డుకున్నారు.

శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడిని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని దళితులు దుర్గమ్మకు బోనాలు సమర్పించేందుకు రాగా, కొంత మంది బీసీ కులస్తులు అడ్డుకున్నారు. దుర్గమ్మ బోనాలు తీయొద్దని,గుళ్ళోకి ప్రవేశం లేదని రావొద్దని అన్నారు. దాంతో వారు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కులస్తుల ప్రజలు సమన్వయంతో ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ దేవతలకు కులాలతో సంబంధం లేకుండా అందరూ బోనాలు తీయొచ్చని, ఎవరైనా అడ్డుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, అందరూ శాంతియుతంగా, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామస్తులకు మంగళవారం మరోసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు.. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

రష్యా దాడులతో ఉక్రెయిన్ అంతటా బ్లాక్‌అవుట్



మాస్కో : ఫక్రెయిన్ అంతటా పారిశ్రామిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున దీర్ఘ-శ్రేణి రష్యా వైమానిక దాడి ప్రారంభించింది. ప్రతిస్పందనగా రష్యాపై దాడులు కొనసాగిస్తానని కీవ్ ప్రతిజ్ఞ చేసింది. ఉక్రేనియన్ వైమానిక రక్షణ దళాల ప్రకారం, వివిధ రకాల డ్రోన్లు, క్షిపణులతో దాడి సోమవారం తెల్లవారుజామున ప్రారంభించబడింది. రష్యా సైన్యం ఆ రోజు తర్వాత ఆపరేషన్‌ను ధృవీకరించింది. ఇది అన్ని ఉద్దేశించిన లక్ష్యాలను ఛేదించిందని నివేదించింది. రష్యా దేశవ్యాప్తంగా ఉన్న క్లిష్టమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటోంది. జాపోరోజీ ప్రాంతంలోని కీవ్-నియంత్రిత భాగాన్ని నిర్వహించే ఇవాన్ ఫెడోరోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు. అత్యవసర షట్‌డౌన్‌ల కారణంగా బ్లాక్‌అవుట్‌లు సాధ్యమే. కీవ్‌లో మేయర్ విటాలి క్లిట్‌ష్కో ఉక్రేనియన్ రాజధానిలో విద్యుత్ సరఫరాకు అంతరాయాల గురించి, జాతీయ గ్రిడ్‌తో ఉన్న సమస్యల గురించి ప్రకటించాడు. ఇంధన మంత్రి జర్మన్ గలుష్చెంకో పరిస్థితిని కష్టతరమైనదిగా వర్ణించాడు.

గ్రిడ్ ఆపరేటర్ దానిని ఎదుర్కోవటానికి అత్యవసర బ్లాక్‌అవుట్లను అనివార్యం చేసిందని ధృవీకరించాడు. ఇంతలో, ప్రధాన మంత్రి డెనిస్ ష్మిగల్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లోని 15 ప్రాంతాలను రష్యా దాడులు ప్రభావితం చేశాయని, రష్యా లోపల లోతైన దాడులకు కీవ్ తమ ఆయుధాలను ఉపయోగించటానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పాశ్చాత్య ఆయుధ దాతలను కోరాడు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ డిపోలకు వ్యతిరేకంగా డ్రోన్ దాడులకు కీవ్ చేసిన ప్రచారానికి ప్రతిస్పందిస్తూ వసంతకాలంలో మాస్కో ఉక్రేనియన్ పవర్ ప్లాంట్లపై దాడి చేయడం ప్రారంభించింది. ఉక్రేనియన్ ఆయుధ ఉత్పత్తిని, ఫ్రంట్‌లైన్‌లో కొత్త దళాలను మోహరించే సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. సోమవారం విజయవంతమైన హిట్‌లను ఉక్రేనియన్ అధికారులు ధృవీకరించారు. లుట్స్క్ మేయర్ అయిన ఇగోర్ పోలిష్‌చుక్, మౌలిక సదుపాయాల లక్ష్యానికి నష్టాన్నినివేదించాడు. పోల్టావా రీజియన్ అధిపతి ఫిలిప్ ప్రోనిన్ కూడా విద్యుత్ సరఫరాలో అత్యవసర అంతరాయాన్ని ధృవీకరించాడు. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చీఫ్-ఆఫ్-స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించాడు. ఆదివారం రాత్రి కీవ్ రష్యాలోని సరాటోవ్, ఎంగెల్స్ నగరాలపై సుదూర దాడులను ప్రారంభించింది. యారోస్లావల్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉక్రేనియన్ డ్రోన్ కూడా అడ్డగించబడిందని గవర్నర్ మిఖాయిల్ యెవ్రేవ్ చెప్పాడు. ఉక్రేనియన్ డ్రోన్‌లు దేశంలోని వివిధ ప్రాంతాలలో 20కి పైగా అడ్డగించబడ్డాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, ఉక్రెయిన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున సరిహద్దు చొరబాట్లను ప్రారంభించింది. ఆ చొరబాటు సమర్థవంతంగా నిలిపివేయబడిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కీవ్ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారంతటా భారీ ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్నారు.

రికార్డు స్థాయిలో 9.31 మిలియన్ సందర్శకులను స్వాగతించిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్: దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం (డీఈటీ) ప్రచురించిన డేటా ప్రకారం, జనవరి నుండి జూన్ 2024 వరకు 9.31 మిలియన్ల మంది అంతర్జాతీయ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. 2023 మొదటి అర్ధభాగంలో వచ్చిన 8.55 మిలియన్ల పర్యాటకుల కంటే ఇది 9శాతం ఎక్కువ. 2023లో దుబాయ్ ను మొత్తం మీద 17.15 మిలియన్ల అంతర్జాతీయ యాత్రికులు సందర్శించారు. 2024లో అంతకు మించిన సంఖ్యలో సందర్శకులు రానున్నారని అంచనా. ఈసందర్భంగా దుబాయ్ కార్పోరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... వినూత్నమైన, విలక్షణమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవాలు, ఆకర్షణలతో మరింత ఉన్నత ప్రమాణాలను అభివృద్ధి చేయటం ద్వారా దుబాయ్ పర్యాటకులను ఆకర్షించటంలో ముందంజలో ఉందన్నారు. దుబాయ్ తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా నిలపడానికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రెండు ఆవిష్కరణలు ప్రకటించిన బంధన్ బ్యాంక్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ మహిళల కోసం అవని పేరిట ప్రత్యేక సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించింది. అలాగే ఎంటర్ ప్రైజ్వ్యా ప్తంగా వినూత్న మైన బంధన్ బ్యాంక్ డిలైట్స్ లాయల్టీ ప్రోగ్రాంను కూడా బ్యాంకు ఆవిష్కరించింది. ఈ ప్రోగ్రాం కింద కస్టమర్లు, డిలైట్ పాయింట్స్ పేరిట రివార్డ్ పాయింట్లను పొందవచ్చు. అలా పోగుపడిన డిలైట్ పాయింట్లను తమ కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రత్యేక ఆఫర్లను కూడా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా బంధన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మధ్యంతర) రతన్ కేశ్ మాట్లాడుతూ..... బంధన్ బ్యాంక్ ఒక యూనివర్సల్ బ్యాంక్గా మారి తొమ్మిదేళ్లవు తోందన్నారు. ఈ వ్యవధిలో వివిధ వర్గాల కస్టమర్ల అవసరాలను తీర్చేలా తమ ప్రొడ కుల శ్రేణిని పటిష్టపర్చుకున్నామన్నారు.